మిర్యాలగూడ ఆర్ఐ, సిఐ తీరుపై ఏఐకేఎఫ్ నేతల నిరసన 2


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట శనివారం 14-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 201 పేజీలు: 4 వెల: రూ.1/-


## నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి

హైదరాబాద్,సెప్టెంబర్13( నిజం చెపుతాం

హైదరాబాద్ సిటీలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న క్రమంలో క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నా ఫలితం ఇవ్వడం లేదు. ఈ క్రమంలోనే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు.. వాహనాలు సాఫీగా సాగేందుకు.. ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తున్నది.

## శాంతి భద్రతలపై
# రాజీ ప్రసక్తి లేదు

- ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బిఆర్ఎస్
- శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిదే
- డిజిపికి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,సెప్టెంబర్13( నిజం చెపుతాం

ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కొల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు.

కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- ప్రతి బాధితుడికి సాయం అందేలా చర్యలు
- ఎన్యుమరేషన్ పై మంత్రులు, అధికారులతో సమీక్ష
- జాబితా రూపొందించాలని సిఎం చంద్రబాబు ఆదేశం
- వరదబాధితులకు విరాళాల వెల్లువ
- సిఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందచేత

అమరావతి,సెప్టెంబర్13( నిజం చెపుతాం

భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ పక్రియపై సిఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి.....ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని...నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని..పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సిఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే....17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సిఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు..మొదటి ఎ÷-లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఎ÷-లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వరదబాధితులకు విరాళాల వెల్లువ

వరదల విపత్తుతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకోవడానికి మేముసైతం అంటూ పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి విరాళాలు అందజేస్తున్నారు. సచివాలయంలో శుక్రవారం పలువురు దాతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కులను అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చిన దాతలను సీఎం అభినందించారు. ఇందులో పలు సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

## అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత 3

## తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్13 నిజం చెపుతాం

తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ – హైదరాబాద్, దుర్గ్ – విశాఖపట్టణం మధ్య రెండు వందే

భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ధి చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది.

## స్కూళ్లకు వరుస సెలవులు

హైదరాబాద్,సెప్టెంబర్13 నిజం చెపుతాం

తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

## తెలంగాణలో శాంతి భద్రతలు కరువు

- ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే
- మీడియాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్13 నిజం చెపుతాం

పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుఅన్నారు. తెలంగ్గూణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదుర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమ్జ్ంగ్÷న్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలను కుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో 8మంది మృతి
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

చిత్తూరు,సెప్టెంబర్13 నిజం చెపుతాం

చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది.

## తెలంగాణ మైన్స్,ఇసుక లారీ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తెలంగాణ మునుకుంట్ల అంజయ్య గౌడ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్13, (నిజం చెపుతాం):

తెలంగాణ మైన్స్,ఇసుక లారి ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అసోసియేషన్ మునుకుంట్ల అంజయ్య గౌడ్‌ను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,ఆటోనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సలీం,తెలంగాణ మైండ్స్ సాండ్ లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్వి దామోదర్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పవన్ కళ్యాణ్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్వి లింగస్వామి గౌడ్,రాష్ట్ర కార్యదర్శి దుపెల్లి మధు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెసరు సుధాకర్ రెడ్డి,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి మాల మహానాడు ఉద్యమ జోహార్లు

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మాల మహానాడు సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల సంతాపం తెలియజేశారు. మాల మహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా ప్రతి సంవత్సరం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాల్లో సీతారాం ఏచూరిని కలిసేవాళ్లమని రవి తెలిపారు. "ప్రజల మెజారిటీ ఎటు ఉంటే, అటు న్యాయం జరుగుతుందనేది కామ్రేడ్ సీతారాం ఏచూరి నమ్మకం. ఆయన మమ్మల్ని ఎప్పుడూ 'మీ పోరాటం మీరు కొనసాగించండి' అంటూ ఉత్సాహపరిచేవారు" అని పేర్కొన్నారు.

సీతారాం ఏచూరి మరణం సామాజిక సేవలో తాడిత, పీడిత ప్రజలకు తీరని లోటుగా మిగిలిందని రవి భావిస్తున్నారు. సీతారాం ఏచూరి ఎప్పటికీ తమకు స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు.మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాక ప్రతాప్, మాల మహానాడు తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కామ సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి సైతం సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, ఉద్యమానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ సంతాపం తెలిపారు.సీతారాం ఏచూరి ప్రత్యేకతలు: సీతారాం ఏచూరి సామాజిక సేవకుడు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా పీడిత, శ్రమజీవి వర్గాలకు ఒక గొప్ప నాయకుడు. వర్గీకరణ, అణచివేతకు వ్యతిరేకంగా నిలబడి, ప్రజల కోసం అన్ని క్షేత్రాలలో పోరాడిన ఆయన, ఉద్యమానికి ప్రాణం పెట్టారు. దేశ రాజకీయ రంగంలో కమ్యూనిస్టు ఆలోచనలతో ముందుకు సాగి, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ఎల్లప్పుడూ కృషి చేశారు. మాల మహానాడు తరపున ఆయనకు ఘనమైన జోహార్లు.

## డాక్టర్ మూసా అలీ ఖాన్ కు మిర్యాలగూడ యువ ఆర్ట్ థియేటర్స్ ఆత్మీయ సన్మానం

మిర్యాలగూడసెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, 24 క్రాఫ్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ ఆర్ట్ థియేటర్స్ కార్యక్రమానికి ప్రముఖ సంగీత విద్వాంసుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ ఆత్మీయ అతిథిగా ఆహ్వానం పొందారు. ఈ కార్యక్రమం 2024 సెప్టెంబర్ 13, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ థియేటర్ 2వ అంతస్తులో నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా, డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ, "ఆపాత మధుర గీతాల ప్రదర్శన తో పాటు, కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, అతిధుల అభినందనలతో ఈ సభ విశేషంగా జరగబోతుంది. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం నాకు గౌరవంగా ఉంది. ఇది ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను," అని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి డాక్టర్ మూసా ఆలీ ఖాన్ ను ఆహ్వానించిన రాజనాల సత్య, సీ.ఈ.ఓ మరియు స్టూడియో ఛైర్మన్ డాక్టర్ రాజేంద్ర జే.ఎన్. తో పాటు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, ఈ గౌరవం తనపై ఉన్న కళాకారుల ప్రేమకు చిరస్మరణీయమని, ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం తనకు సర్వతమానమైన కృతజ్ఞత అని డాక్టర్ మూసా ఆలీ ఖాన్ వ్యాఖ్యానించారు. "నన్ను వెన్నంటి నిలబెడుతున్న ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సినిమా జర్నలిస్టులు, పిఆర్ ఓలు, మరియు ఇతర కళాకారులు, గాయనీ గాయకులు, సాహితీ ప్రియులు, సామాజిక మాధ్యమాల్లో నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని ముగించారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

దామరచర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేసి వాడపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధం చేశారు.పాడి కౌశిక్ రెడ్డి గారి పై కొందరు కాంగ్రెస్ గుండాలు, అరికపూడి గాంధీ ఎంఎల్ఏ గారు వెళ్లి వారి ఇంటిపై దాడి చేసిన నేపథ్యంలో, కౌశిక్ రెడ్డి గారిని పరామర్శించడానికి, సీపీ గారికి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బి ఆర్ ఎస్ ఎం.ఎల్.ఏ ల బృందాన్ని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.ప్రజా ఉద్యమాన్ని అణచివేయడం, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నడిపే భయం మాత్రమే. ఈ అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు అడుగుతాం.రఫీ బాయ్ బి ఆర్ ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు దామరచర్ల

## మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉచిత కంటి చూపు నిర్ధారణ పరీక్షలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఉచిత కంటి చూపు నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్రీయ బాలస్వస్థ కారిక్రమం (ఆర్.బి.ఎస్.కె) మరియు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం (ఎన్.పి.సి.బి) ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాలలో విద్యార్థుల కంటి చూపు పరీక్షించడం ద్వారా వారిలో కంటి సమస్యలు ముందుగానే గుర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ధర్మనాయక్ మాట్లాడుతూ, "ఇప్పటి యువత చిన్న వయస్సులోనే కంటి చూపును కోల్పోతున్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌ల వాడకాన్ని తగ్గించుకుని, సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు అవగాహన కల్పించాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నితిన్ మాట్లాడుతూ, "కంటి చూపు సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నందున ప్రతి విద్యార్థి కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి" అన్నారు. అలాగే, "సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వం నివారించవచ్చును" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆప్తమిక్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఏ.ఎన్.ఎం విజయ, పాఠశాల ఉపాధ్యాయులు కె.ఉపేందర్, ముంతాజ్ బేగం, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఏ.తావూర్య నాయక్, సి.సంతోష్ కుమార్, కె.అనిత జ్యోతి, ఎం.ధనలక్ష్మి, సి.హెచ్.అశ్విని, పి.స్పందన, ఎం.వెంకట్ రమణ రెడ్డి, జి.బేబీ రాణి, డి.వినోద్, ఎం.కాంతయ్య, జి.కరుణాకర్, కె.పద్మావతి, ఎం.డి.సీమా, ఆర్.సుప్రజ, నస్రీన్ సుల్తానా, ఎస్.రేణుక, ధనమ్మ విజయలక్ష్మి, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ ఉచిత కంటి నిర్ధారణ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ కంటి ఆరోగ్యాన్ని తెలుసుకునే అవకాశం పొందారు.

## శుభ్రతపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలి నడకన సోదా

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు పట్టణాన్ని కాలినడకన సందర్శించారు. బస్టాండ్ లో శుభ్రత సమస్యలను పరిశీలించి, టాయిలెట్స్ శుభ్రంగా లేవని డిపో మేనేజర్‌ను ఎత్తిచూపారు. అలాగే, బస్టాండ్ పరిసరాల్లో లైట్లు మరియు సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.ఆ తర్వాత, పట్టణంలోని ఆర్ ఆర్ చికెన్ సెంటర్ యాజమాన్యం వృధా పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేస్తున్నారని ఫిర్యాదులు వచ్చిన కారణంగా నేరుగా అక్కడికి వెళ్లి వారిని హెచ్చరించారు.కూరగాయల మార్కెట్ సందర్శన సందర్భంగా, వ్యాపారులతో మాట్లాడి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కేఆర్ ఎస్టేట్స్ లో ఉన్న షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు.డాక్టర్స్ కాలనీలో హాస్పిటల్స్ మరియు మెడికల్ షాప్స్ యజమానులతో సమావేశమై ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. వాహనదారులు రోడ్డుపై పార్కింగ్ చేయడం వల్ల ఎమర్జెన్సీ సందర్భాల్లో అంబులెన్స్ రాక కష్టమవుతుందని, అందరూ కలిసి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.తదుపరి, పలు ప్రజా ఫిర్యాదులను పరిశీలించేందుకు నేరుగా కాలినడకన రావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పరిశుభ్రత మరియు సానిటైజేషన్ అంశాలను మున్సిపల్ అధికారులకు, ట్రాఫిక్ సమస్యల విషయాన్ని పోలీస్ అధికారులకు తెలియజేశామని ఆయన పేర్కొన్నారు.అనంతరం కాలినడకన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు.

## తక్షణ కులగణనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి -సీఎం రేవంత్ రెడ్డికి బీసీవై ఇంచార్జ్ -బొడ్డు వెంకన్న యాదవ్ లేఖ

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, తక్షణమే కులగణన చేపట్టాలని కోరుతూ, మిర్యాలగూడ బీసీవై ఇంచార్జ్ బొడ్డు వెంకన్న యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబాటుకు చేరుకున్నారని, ఇప్పటికీ వారికి న్యాయమైన రాజకీయ ప్రాధాన్యత దక్కలేదని వెంకన్న యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఉడయపూర్ డిక్లరేషన్ సందర్భంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలను బీసీలకు ఇస్తామన్న మాట అమలవలేదని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో 60% జనాభా ఉన్న బీసీలకు కనీసం ఒక అసెంబ్లీ సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత చైతన్య యువజన పార్టీ తరపున బీసీలకు న్యాయం చేయాలని అనేకసార్లు కులగణన డిమాండ్ చేసినప్పటికీ, రేవంత్ సర్కారు నుంచి ఎలాంటి స్పందన రాలేదని వెంకన్న యాదవ్ వ్యాఖ్యానించారు. ఇంతకైనా ప్రభుత్వం మేల్కొని కులగణన చేపట్టి, పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన లేఖలో స్పష్టంగా కోరారు.

## ఉప్పల లింగస్వామిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్‌చందర్ రెడ్డి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 13,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దులు,అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్,మాజీ సర్పంచ్ కొను రెడ్డి నరసింహ్మ,రాచకొండ రమేష్ బాబు,ఉప్పల కృష్ణ తదితరులు.పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్ఐ, సిఐ తీరుపై ఏఐకేఎఫ్ నేతల నిరసన

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రూరల్ రిజిస్ట్రార్ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సత్యనారాయణ తప్పుడు రిపోర్టులు రాస్తున్నారని, అలాగే అక్రమ కేసులు పెట్టి రౌడీ షీటర్ ఓపెన్ చేస్తానని బెదిరిస్తున్న మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ) పై సస్పెన్షన్ విధించాలని ఏఐకేఎఫ్(ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు.వస్కుల మట్టయ్య ఆధ్వర్యంలో ఏఐకేఎఫ్ నాయకులు మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, "రైతులపై తప్పుడు కేసులు పెట్టడం, రౌడీ షీటర్ అని బెదిరించడం కఠిన చర్యలకు కిందికి వస్తుంది. ఇలాంటి అధికారులపై తక్షణమే సస్పెన్షన్ విధించాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని పేర్కొన్నారు.ఏఐకేఎఫ్ నేతలు కూడా ఈ నిరసనలో పాల్గొని, "రైతులకు అన్యాయం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ తమ మద్దతు ప్రకటించారు.

## స్టార్ టీ స్టాల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ సెప్టెంబర్ 13(నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయం ఎదురుగా స్టార్ టీ స్టాల్ ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహానికి దాతగా నిలిచిన బీసం విజయ్ కుమార్

మునుగోడు సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం): మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి దాతగా నిలిచి రూ.12,000/- నగదును కమిటీ సభ్యులకు అందజేసిన యువజన కాంగ్రెస్ నాయకులు బీసం విజయ్ కుమార్ గారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, జంగిలి నాగరాజు, బండారు మల్లేశం,మాజీ వార్డ్ మెంబర్ లు ఈద యాదయ్య, ఈద రాములు, రాసమల్ల శంకర్, దామ స్వామి,పృధ్వీరాజ్, బండారు స్వామి,ఈద పవన్,బండారు శ్రీకాంత్,శ్రీశైలం, వీరేషం,కొంపల్లి సాయి మరియు తదితరులు పాల్గొన్నారు...

## సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్

**నోటు పుస్తకాలు పెన్నులు బహుకరణ**

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి ని మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ శుక్రవారం సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు నోటు పుస్తకాలు పెన్నులు సమర్పించారు అనంతరం మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు గాంధీనగర్ కాలుష్య కోరలలో చిక్కుకొని ప్రజలు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు చుట్టూ రైస్ మిల్లు ఉండడంతో దుమ్ము ధూళి పొగ రైస్ మిల్లుల నుండి వచ్చే వ్యర్థాల వలన ప్రజలు డెంగు టైఫాయిడ్ మలేరియా క్యాన్సర్ లాంటి వ్యాధుల తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు దానికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గూడపూరి శ్రీనివాస్ మంద శీను మంద సైదులు కాశయ్య పొదిల సత్యనారాయణ కోల సైదులు నాగరాజు శ్రీనివాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో వీధి వ్యాపారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులకు (వీధి విక్రేతలు) ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భారత దేశ వీధి వ్యాపారుల జాతీయ సంఘం, భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం మరియు నెస్లే ఇండియా సహకారంతో ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణలో భాగంగా దాదాపు 165 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ, "వీధి వ్యాపారులు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, అందజేసిన టూల్ కిట్‌ను వినియోగిస్తూ పరిశుభ్రతను పాటించి, సీజనల్ వ్యాధుల నుంచి దూరంగా ఉండాలని" సూచించారు. ఈ కార్యక్రమంలో వై కరుణాకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, నల్గొండబీ మిర్యాలగూడ టీఎంసీ బక్కయ్య, నెస్లే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్, నెస్లే హైదరాబాద్ అధ్యక్షుడు దుద్యాల వేణు, సిఓ జి వెంకటేశ్వర్లు, కే సతీష్, ప్రసన్న మరియు నల్గొండ జిల్లాకు చెందిన స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వీధి వ్యాపారులకు పరిశుభ్రత, ఆహార భద్రతపై అవగాహన పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని నిర్వాహకులు తెలిపారు.

# అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత

అక్రమ రవాణా దారులను అరెస్టు చేసిన చౌటుప్పల్ పోలీసులు

చౌటుప్పల్,సెప్టెంబర్ 13(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా %ూ 12 ఖణ% 5919 నెంబర్ గల డీసీఎంను పంతంగి చెక్ పోస్ట్ వద్ద ఆపి తనిఖీ చేయగా అందులో కొన్ని ఎద్దులు మరియు ఆవులు మొత్తం 23 పశువులను పోలీసులు కనుగొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ అక్రమముగా పశువులు,డీసీఎంలో విజయనగరము నుండి హైద్రాబాద్ బహుదూర్‌పుర లోని స్లాటర్ హౌస్‌కు తరలిస్తుండగా అక్రమంగా రవాణా చేస్తున్న డిసిఎంను పట్టుకొని పశువులను జియాగుడ గోషాలకు తరలించామని, హర్యానా రాష్ట్రానికి చెందిన వాహన డ్రైవర్ ఆకిల్(35) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాకు చెందిన సిగడ రమణ యాదవ్(32)గార్లపై కేసు నమోదు చేసి,ధర్యాప్తు ప్రారంభిస్తున్నామన్నారు.

# వాసవి కాలనీ గాంధీ బొమ్మ వద్ద సహస్రనామ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహణ

మిర్యాలగూడసెప్టెంబర్ 13(నిజం న్యూస్)

వాసవి కాలనీ గాంధీ బొమ్మ వద్ద జరుగుతున్న వరసిద్ధి వినాయక నవరాత్రి అష్టాదశ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏడవ రోజు పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంలో ప్రత్యేకంగా ఎర్రని పుష్పాలతో సహస్రనామ పూజ నిర్వహించారు. కాలనీ పెద్దలు శ్రీ కర్నాటి లక్ష్మీనారాయణ, బూరుగు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి సురేష్, వనపర్తి శ్రీనివాస్, మోదుగు శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, బురుగు ఆంజనేయులు, సాతూనూరు నగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి సురేష్ మాట్లాడుతూ, "ఈ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు మా కాలనీలోని ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక ఆరాధనకు నిదర్శనం," అని తెలిపారు. ఇక ఉత్సవాల్లో ప్రతి రోజు ప్రత్యేక హోమాలు, పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, భక్తులు విస్తృతంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భారీ సంఖ్యలో హాజరై వినాయకుని కృపకు పాత్రులయ్యారు.

# బీసీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

బీసీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్ ను మరియు బిసి కమిషన్ సభ్యులుగా నియమితులైన తిరుమలగిరి సురేందర్ ను కలిసి అభినందనలు తెలియజేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన బిసి కమిషన్ త్వరితగతిన బిసి కులగణనకు రూట్ మ్యాప్ ప్రకటించాలని అన్నారు. హైకోర్టు కూడా బిసి కులగణన మూడు నెలలలోపు చేయాలని చెప్పిందని గుర్తు చేశారు. కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పించినతరువాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కోరినట్లు జాజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంబీసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం, మరియు కెపిఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14,వ వార్డు సర్వీస్ రోడ్డులో ఆర్యవైశ్య సంఘం మరియు వలిగొండ రోడ్డులో కెపిఆర్ వెంచర్ లో గణేష్ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్ల మురళి,బొడిగె బాలకృష్ణ, మొగుదాల రమేష్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మంచికంటి భాస్కర్,కామిశెట్టి చంద్రశేఖర్,చెరుకు లింగస్వామి,కొసనం రామ్ రెడ్డి,అవిశెట్టి లింగస్వామి, వెలిగరాజు రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ: యాదగిరిపల్లిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల వార్షికోత్సవం

మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపం, కామ్రేడ్ దేవరకొండ రాములు స్థూపం వద్ద సిపిఐ పార్టీ నాయకులు, ప్రజానీకం ర్యాలీగా చేరి అమరవీరులకు నివాళులర్పించారు.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భూమి కోసం, భుక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని నినాదం ఇచ్చింది. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మొగ్దుమ్ మోహినుద్దీన్ వంటి నేతల నేతృత్వంలో తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాలను పంచి ప్రజలకు భూమిని అందజేశారు" అని అన్నారు.అనంతరం సిపిఐ పార్టీ మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, ధీరావత్ లింగ నాయక్, అంజన, పెళ్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమైక్య నాయకురాలు దుర్గమ్మ, రైతు సంఘం నాయకులు పద్మ, శాంతి వెంకటయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "ప్రజలు ఎవరో వస్తారని ఎదురు చూసి మోసపోకండి. వామపక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యలపై పోరాడాలని" వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# మునుగోడులో బెల్ట్ షాపులు గంజాయి మహమ్మారి పై ర్యాలీ

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చబోతుల శ్రీను ఆధ్వర్యంలో

మునుగోడు సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం): నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ,"మిషన్ పరివర్తన్" లో భాగంగా గంజాయి మహమ్మారిని నిర్మూలించాలని. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అలాగే గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించకూడదని స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులచే కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అంబేద్కర్ యువజన సంఘం మరియు గరుడ యూత్ సంఘం ఆధ్వర్యంలో "యువతే మన దేశ భవిత !!!అనే కార్యక్రమం పైన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చండూరు సిఐ ఏ వెంకట్ మాట్లాడుతూ మనిషి జీవన విధానం నుండి "గంజాయి అనే ఒక భూతాన్ని" శాశ్వతంగా నిర్మూలించాలని విద్యాపరంగా సమాజానికి యువత ఆదర్శంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పోలగోని సత్యం, స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కత్తుల రవీందర్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మునుగోడు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య, మునుగోడు గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న ,కొంపెల్లి గ్రామ సర్పంచ్ జాల వెంకన్న, చీకటిమడి మాజీ గ్రామ సర్పంచ్ పాలకూరి యాదయ్య, జక్కుల వారి గూడెం మాజీ సర్పంచ్ జక్కుల శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నీరుడు రాజారాం ,పెరుమాండ్ల ప్రణయ్ కుమార్, మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు, బీసం విజయ్, పందుల అశోక్, గరుడ యూత్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు పురవీధుల్లో కళాకారులు "గంజాయి మహమ్మారి "పై తమ ఆటపాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమా అనంతరం గరుడ యూత్ సంఘం వారు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు సిఐ, ఎస్ఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు...

# శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల కరపత్రాలు ఆవిష్కరణ..

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 13,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కంఠమహేశ్వర దేవస్థాన మహోత్సవ బోనాల కరపత్రాలను దేవాలయ ప్రాంగణంలో గౌడ కులస్తులు కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 15,16,17 న జరిగే ఈ ఉత్సవాలను గౌడ కులస్తులు బంధువులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి కళ్యాణం అలాగే బోనాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్,గీత పనివారల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య గౌడ్,మొగుదాల సత్తయ్య, పాలకూర్ల యాదయ్య గౌడ్, పాలకూర్ల సతీష్ గౌడ్,పందుల యాదగిరి గౌడ్,నీళ్ల రాజు గౌడ్,దూసరి నారాయణ గౌడ్,వీరమల్ల కృష్ణయ్య గౌడ్,బొమ్మని రఘుగౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్,బద్దం లింగస్వామి గౌడ్,విరమల్ల వెంకటేష్ గౌడ్,ఐటిపాముల లింగస్వామి గౌడ్,చింతల గణేష్ గౌడ్,తదితరులు, పాల్గొన్నారు.

## ఇప్పర్తి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు

మునుగోడు సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలో ఈరోజు జరిగిన సమావేశంలో రేపటినుండి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడిమనోహర్ రెడ్డి ఇప్పర్తి గ్రామంలోప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పర్తి గ్రామ ప్రజలకు ఉచితంగా జిరాక్స్ ఇంటర్నెట్ సౌకర్యం భవనం మధుసూదన్ రెడ్డి అందించనున్నారు. జిరాక్స్ అండ్ నెట్ సెంటర్ ని జిల్లా అధ్యక్షులు నాగంవర్షిత్ రెడ్డి ప్రారంభించనున్నారు. కావున మండలంలోఉన్న రాష్ట్ర నాయకులుజిల్లా నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు హాజరు కాగలరని మనవి. మండలంలో ఉన్న గ్రామాలకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన శక్తి కేంద్రా ఇన్చార్జులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బొడిగెఅశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పందుల వీరేశం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఖమ్మంపాటి భూపాల్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెలికంటి రమేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం భవనం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతికార్యక్రమం కలదు...

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

రిపోర్టర్ కృష్ణ,సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం):హైదరాబాదులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్,కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ,మధ్య జరిగిన ఘర్షణలో భాగంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,గాంధీ ఇంటికి వేలాదిమంది కార్యకర్తలతో వస్తానని సవాల్ చేసిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నర్సింహ్మ,నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, నాయకులను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఏమీ కాదని గతంలో తెలంగాణ ఉద్యమంలో ఎన్నోసార్లు అరెస్టై స్టేషన్ పోయిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు చిన్న భిన్నం అవుతున్నాయని అన్నారు.కచ్చితంగా రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సతీష్ యాదవ్,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,మండల మహిళా నాయకురాలు చింతకిందిఉష,రాసాల వెంకటేశం,మాజీ ఉప సర్పంచ్ గంట పరమేష్,మండల నాయకులు డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి,ఎర్రోళ్ల వెంకటేశం,చిలువేరు ముత్యాలు,కంట్రోతు మోత్య,రావుల ఎల్లయ్య, జనుల కిరణ్, జినుకల ఫక్కీర్,ఉప్పల ఆంజనేయులు,జక్కిడి యాదిరెడ్డి,జనగాం నర్సింహా,చిలువేరు వెంకటేశం,లను అరెస్ట్ చేశారు.

## పిఆర్టియు నూతన మండల కమిటీ ఎన్నిక

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నూతన పి ఆర్ టి యు మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది.ఈ ఈ నూతన పి ఆర్ టి యు ఆలేరు మండల శాఖ అధ్యక్షునిగా గడసంతల మధుసూదన్,ప్రధాన కార్యదర్శిగా నా రెడ్డి దశమంత రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడిగా మాదాని జోసెఫ్,ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్,మహిళా ఉపాధ్యక్షురాలుగా కె.ఉషారాణి,మహిళా కార్యదర్శిగా వి.రాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన పిఆర్టియు నాయకులకు ఉపాధ్యాయులు మిత్రులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆలేరు ఎస్ ఐ నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలేరు ఎస్సై రజినీకార్ ను శుక్రవారం నాడు ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ.ఏజాజ్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించటం జరిగినది.ఈ కార్యక్రమం లో కోపరేటివ్ డైరెక్టర్ కే.సాగర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఎస్.విజయ్ కుమార్,ఎం.డి. జైనొద్దీన్,చింతలఫణి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 75 వేల ఎల్ఓసి అందజేత

చౌటుప్పల్,సెప్టెంబర్ 13(నిజం చెపుతాం):

నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చౌటుప్పల్ కు చెందిన జజ్జరి భవాని కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 75 వేల రూపాయల ఎల్ఓసి శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదల రమేష్ గౌడ్,10వ వార్డ్ కౌన్సిలర్ బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్,బొబ్బిళ్ళ మురళి,వెంకటేష్ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏజాజ్ పాషా,ఎండి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో బి.ఆర్.ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోఆలేరు ఎస్సై రజనీకర్

గురువారం నాడు ఎమ్మేల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి గాను మాజీ మంత్రివర్యులు హరీష్ రావు మరియు ఇతర ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు వారిని పరామర్శించి దాడి చేసిన ఎమ్మేల్యే అరికెపూడి గాంధీ పై అత్యా యత్నము కేసు నమోదు చేయాలని సిపి ఆఫీస్ ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచడం పై శుక్రవారం నాడు టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా ఆలేరు లో స్థానిక పోలీసులు అక్రమంగా ముందస్తుగా తమని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆలేరు బి.ఆర్.ఎస్. పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు.రేవంత్ రెడ్డి రాచరిక పాలన కు చరమగీతం పాడాలని ప్రజలను కోరుతున్నాట్లు తెలిపారు.అరెస్టు అయిన వారిలో కొలుపుల హరినాథ్,మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి,కొఆప్షన్ సభ్యులు ఎండీ.రియాజ్,జిల్లా నాయకులు పట్టణ రైతు అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య,యువజన విభాగం సెక్రటరీ జనరల్ జింకల భరత్ యాదవ్,వార్డు అధ్యక్షులు కోనాపురం నాగరాజు,ఎండి.ఫయాజ్,గూడెపు మాధవ్,అంగడి బిక్షపతి,జూకంటి రవి,మధుసూదన్,కందుల టింకులను అరెస్టు చేసినారు.

# ప్రభుత్వం వెంటనే వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి..

టి.జె.యూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ.షానూర్ బాబా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లా లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాలకు గురై మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్సగ్రెషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి.జె.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జి.శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్ నెస్ సత్సంగం: చైతన్య విస్తరణతో జీవితం సాఫల్యం..దాజీ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)

శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు మరియు హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్ అయినటువంటి శ్రీ కమలేష్ దేశాయ్ భాయ్ పటేల్ (దాజీ) గారు ఈరోజు సాయంత్రం 6 గంటలకు ఎంవిఆర్ కన్వెన్షన్ హాల్లో సత్సంగం నిర్వహించారు. ఈ సత్సంగంలో మిర్యాలగూడ మరియు పరిసర ప్రాంతాల నుండి అనేక మంది ఆధ్యాత్మిక అభిలాషులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాజీ గారు చైతన్యం గురించి ప్రసంగిస్తూ, "ఈ విశ్వమంతా చైతన్యంతో నిండి ఉంది. ప్రతి వ్యక్తికి, ప్రతి వస్తువుకు తనదైన చైతన్యం ఉంటుంది. వారి వారి చైతన్య స్థాయినిబట్టి వారికి ఐహిక మరియు దైవిక విషయాలు బోధపడుతుంటాయి. మానవ జీవిత లక్ష్యం చైతన్య విస్తరణలో ఉంది," అని స్పష్టీకరించారు.హార్ట్ ఫుల్ నెస్ సాధన ప్రక్రియలు అయిన ధ్యానం, అంతరంగ శుద్ధీకరణ, మరియు ప్రార్థన చైతన్య విస్తరణకు ఎంతగానో తోడ్పడతాయని దాజీ వివరించారు. "మానవుడి చైతన్య స్థాయి పెరగడం మాత్రమే కాదు, ఆ చైతన్యానికి తగిన విధంగా ప్రతిస్పందించడం కూడా చాలా ముఖ్యమని" ఆయన అన్నారు."చైతన్యవంతుని పని తగువిధంగా ప్రతిస్పందించడమే. మన చైతన్య విస్తరణకు అడ్డుపడేవి మన కోరికలు, ప్రూవ్ చేసుకునే జ్ఞానం మరియు అహంకారం. క్రమం తప్పని సాధన, కోరికల లేని ప్రార్థన భగవంతుడిని మనకు దగ్గర చేస్తాయి," అని దాజీ గారు వివరించారు.అంతేకాక, "అన్ని శాస్త్రాలు భగవంతుడు మన హృదయంలోనే ఉన్నారని చెబుతున్నాయి. అందుకే ఆయనను అంతర్యామి అంటారు. అయినప్పటికీ, మనం భగవంతుని బాహ్యంగా వెతుకుతూనే ఉన్నాం. భగవంతుడిని నీ అంతరంగంలో అన్వేషించు" అని దాజీ గారు స్పష్టంచేశారు.ఈ సత్సంగం ద్వారా హార్ట్ ఫుల్ నెస్ ఆధ్యాత్మిక సాధన విధానాలు అనేక మంది ఆధ్యాత్మిక అభిలాషులకు మార్గదర్శకంగా నిలిచాయి.

# మదర్ డైరీ డైరెక్టర్లుగా కల్లేపల్లి శ్రీశైలం,పుప్పాల నరసింహులు

యాదగిరిగుట్ట,సెప్టెంబర్13(నిజంచెపుతాం)

ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం మదర్ డైరీ లో ఖాళీ ఉన్న ఆరు డైరెక్టర్ స్థానాలకు,శుక్రవారం ఎన్నికల నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు విజయంసాధించారు.యాదగిరిగుట్ట మండలానికి చెందిన కల్లేపల్లి శ్రీశైలం,పుప్పాల నరసింహులు గెలుపొందడంతో మండలం పరిధిలోని పాడి రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా

ఆరు డైరెక్టర్లను గెలిపించుకొని సత్తా చాటిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఓట్లు వేసి గెలిపించిన పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు

యాదగిరిగుట్ట,సెప్టెంబర్13 (నిజంచెపుతాం) ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మధర్ డైరీ పాలక వర్గం ఎన్నికల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు.ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద,ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి,ఆలేరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు బలపరిచిన అభ్యర్థుల్లో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు. గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు,బత్తుల నరేందర్ రెడ్డి,రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్య విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ మంత్రులకు, ఎమ్మెల్యేలకు,ఎంపీలకు, ఎమ్మెల్సీలకు,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించుటకు కృషి

తుంగతుర్తి నూతన తాసిల్దార్ దయానందం

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల నూతన తహసీల్దార్‌గా పి.దయానందం గురువారం బాధ్యతలను చేపట్టారు. బదిలీల్లో భాగంగా జనగాం జిల్లాలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ రమణారెడ్డి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం, ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆఫీసు సిబ్బంది నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది

మాజీ మార్కెట్ చైర్మన్ దాయం. విక్రమ్ రెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం

తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, తెలంగాణ సాయుధ రైతంగ పోరాట నాయకులు దాయం రాజిరెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శౌర్య యాత్ర శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చేరుకుంది. ముందుగా గ్రామంలోని సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు జరిగిన పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం చేసిన ప్రతిఘటన అని చెప్పొచ్చన్నారు.బానిసత్వానికి బలైపోయిన వెట్టిజీవుల తిరుగుబాటుకు ప్రతీక అన్నారు. జనం నడిపిన విప్లవమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వేంకటేశ్వర్లు,దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి,మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ముత్యాల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, గడ్డం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గుగులోతు రాజారాం సిపిఐ మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య పాల్వాయి సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామస్వామి రాజారాం, తెలంగాణ ఉద్యమ కారులు ఎనగందుల మల్లేష్ నేత, కోట రామస్వామి, ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు....

# పోరాడి తెచ్చిన తెలంగాణలో ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులు

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం:

పోరాడి తెచ్చిన తెలంగాణలో బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దిగజారుడుతనానికి నిదర్శనమ ని పెన్ పహాడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ మండల కేంద్రంలో ఒక ప్రకటనలో అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు తో ఎమ్మెల్యేలను పోలీసుల అక్రమ అరెస్టుతో రాష్ట్రం లో అల్లర్లు జరుగుతాయని ముందస్తు రాష్ట్ర మరియు పెన్ పహాడ్ మండల వ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేసినారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలో 6 గ్యారంటీ ల అమలు మిద లెనీ చిత్త శుద్ధి

టిఆర్ఎస్ నాయకులని కేసిఆర్ ని తెలంగాణ ప్రజలలో అప్రతిష్ట పాలు చెయ్యాలని రేవంత్ రెడ్డి సర్కారు చూస్తున్నది . వరద భదితులని పరామర్శించడానికి ఖమ్మం వెళితే అక్కడ కూడా హరీష్ రావు మీద మరియు టిఆర్ఎస్ నాయకుల పలు వాహనాల మీద రాళ్ళ దాడి చేసిన వారిమీద ఎంత వరకు వారిని అరెస్టు కూడా చెయ్యలేని ప్రభుత్వ%శీ% నిన్న హైదరాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి జరిగిన తీరు పైన హరీష్ రావు రేవంత్ ప్రభుత్వం పై మండి పడ్డాడని ఇలాంటి సంఘటనల పైన సీ పీ కి పిర్యాదు చెయ్యడానికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు నాయకులు వెళితే అక్కడ వారిని అక్రమ అరెస్టు చేసి రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు బస్సులో తిప్పుతూ చివరకు 10 గంటలకు వారిని విడుదల చేస్తున్నామని పోలీసులు ప్రకటించారు రాష్ట్ర ప్రజలు ఇ రేవంత్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం త్వరలోనే చెప్పుతారు అని పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు ...

# ఎర్రజెండా ముద్దుబిడ్డ మర్రి పెళ్లి వెంకయ్య

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం:

తన జీవితాంతం నికార్సైన కమ్యూనిస్టు యోధుడిగా మర్రి పెళ్లి వెంకయ్య జీవించారని ఎర్రజెండా ముద్దుబిడ్డ మరిపెళ్లి వెంకయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామ0లో కామ్రేడ్ మరిపల్లి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు.చదువు, లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మా ది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి రణపంగా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ బొప్పని పద్మ , సిపిఎం సీనియర్ నాయకుల గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, జంపాల స్వరాజ్యం, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, వెన్న వెంకట్ రెడ్డి, జయమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల వినాయక మండపాల దగ్గర అన్నదానం

నేరేడుచర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ బజార్ తాసిల్దార్ ఆఫీస్ నూతన రామాలయంలో జాన పహాడ్ రోడ్ లోని రాఘవేంద్ర కాలనీ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారుగణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపాలిటీ బజార్లో నూతన రామాలయం రాఘవేంద్ర కాలనీ ఏర్పాటు చేసిన గణేష్ మండపం దగ్గర మహా అన్న ప్రసాదం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులుకొణతం చిన్న వెంకటరెడ్డి, నూతన రామాలయంఅధ్యక్షుడుకొణతం సత్యనారాయణ రెడ్డి , సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, విజయదుర్గా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి నా గండ్ల శ్రీధర్ నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర కుమార్ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి కట్టా గణేష్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డికౌన్సిలర్లు వేమూరి నాగమణినారాయణ రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య విజయదుర్గా ఆలయ కమిటీ చైర్మన్ఆదిరెడ్డి, రాచకొండ మాధవ్ తాటికొండ సత్యనారాయణ రెడ్డి శ్రీ రామ్ రెడ్డి వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ గుమ్మడిల్లివెంకన్న చింతమల్ల సైదులు పాండు నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి తాటికొండ వెంకటరెడ్డి ఇసపాల పిచ్చిరెడ్డి కుంకు చిన్నయ్య మోహన్రావు శ్రీనివాస్ కొణతం రాంరెడ్డి సంకల మద్ది లీలామణిషా రెడ్డి నూకల వెంకట్ రెడ్డి జెట్టి వెంకన్న శంకర్ రెడ్డి పొన్నం సుఖేందర్ గౌడ్ గజ్జల కోటేశ్వరరావు వజ్రం సత్యనారాయణ రాగిరెడ్డి వీరారెడ్డి ఉప్పల పుల్లయ్య ఊట్కూర్ నటరాజ్ నూతన రామాలయ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ బజార్లోని గణేష్ నిమగ్న కమిటీ సభ్యులు రాఘవేంద్ర కాలనీ వినాయక కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కామ్రేడ్ షేక్ హుస్సేన్ మరణం బాధాకరం

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం:కామ్రేడ్ షేక్ హుస్సేన్ మరణం బాధాకరమని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని లింగాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ శుక్రవారం మరణించగా వారి మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రన్నపంగ కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, షేక్ మహబూబాబాద్, షేక్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13 నిజం చెపుతాం:

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపద్యంలో గురువారం కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ వెళ్ళడం, పార్టీ శ్రేణుల మధ్య తోపులాట, ఘర్షణ వాతావరణంతో పాటు సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్, ఎమ్మెల్యేల అరెస్ట్ లకు నిరసనగా హైదరాబాద్ వెళ్ళేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమవుతున్నారనే సమాచారంపై ఎస్ఐ పెరిక రవిందర్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ గురువారం రాత్రి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, అనంతారం పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు యల్లంల జగన్, మీసాల లింగయ్య, ఒగ్గు గోపి, మామిడి సతీష్ లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై, ఆయన ఇంటిపై దాడి చేసి దౌర్జన్యం చేయడంపై, హరీష్ రావు, ఎమ్మెల్యేల అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.

## అనంత జిల్లాలో నైపుణ్య కమిటీ సమావేశం

నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 13

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో జిల్లా నైపుణ్య కమిటీ ( డిస్టిక్ స్కిల్ కమిటీ)సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. జిల్లాస్థాయి అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. డిస్టిక్ స్కిల్ కమిటీ గురించి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు.

## అనంత జిల్లాలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి : వైసీపీ అధ్యక్షుడు

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 13 :

అనంతపురం జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ శ్రేణులను లక్ష్యంగా చేసుకొని టిడిపి దాడులకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులను కాపాడుకుంటామని, ఎవరు అధైర్య పడవలసిన పనిలేదని అన్నారు . ఏది ఏమైనా తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తామని తెలిపారు.

## వెల్లంపల్లి లో పౌష్టికాహార మహోత్సవాలు

నిజం న్యూస్ సెప్టెంబర్ 13 (ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ హైమావతి ఆధ్వర్యంలో జరిగింది ముందుగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ హైమావతి మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు గర్భవతులకు పౌష్టికాహారం అందించడం వలన తల్లికి పుట్టిన బిడ్డకి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం గుడ్డు పాలు అన్నం కూరలతో మంచి బలవర్ధకమైన ఆహారం అందించడం జరుగుతుందని మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లి పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలను ప్రసవానికి ముందుగా హాస్టలులో చేర్చాలి

పార్వతీపురం సెప్టెంబరు 13(నిజం చెపుతాం ప్రతినిధి) : గిరిశిఖర గ్రామాలు, మారుమూల గ్రామాలలో గల గర్భిణీలను ప్రసవానికి ముందుగానే వారికి ఏర్పాటుచేసిన గర్భిణీ హాస్టలులో చేర్చాలని జాయింటు కలెక్టరు ఎస్.ఎస్. శోబిక తెలిపారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండలంలో జాయింటు కలెక్టరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం వైటిసిలో ఏర్పాటుచేసిన గర్భిణీ వసతి గృహాన్ని తనిఖీచేసారు. వసతి గృహంలో గల వసతులను పరిశీలించారు. గిరిశిఖర గామాలు, మారుమూల గ్రామాలలో గల గర్భిణీలను ముందుగానే తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రులలోనే నిర్వహించాలన్నారు. రక్తహీనత రాకుండా పౌష్టికాహారం అందించాలని, మాతృత్వ మరణాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్.కె. పాడు గ్రామంలో జరుగు తున్న ప్రధానమంత్రి జన్ మాన్ కార్యక్రమం సర్వేను తనిఖీచేసారు. ఈ కార్యక్రమం కింద గ్రామాలలో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ప్రతి ఇంటిని సర్వే చేసి గ్రామంలో అన్ని వసతులు ఉండేలా ప్రతిపాదనలపై తుది నివేదిక అందించాలని జాయింటు కలెక్టరు తెలిపారు. జన్ మాన్ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి కావలసిన ఇళ్లు, రహదారులు, మంచినీరు వంటి అంశాలను పరిశీలించి ఖచ్చితమైన నివేదిక సమర్పించాలని తెలిపారు.

## నేడు పొన్నూరు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )13-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం,మండల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ ఎం. శ్రీనివాసరావు ,ఏ ఈ ఎం. వెంకటనారాయణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, చెట్లు నరికివేత పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని వారు కోరారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వినియోగదారుడి పై పేను భారం...

నిజం న్యూస్ (పొన్నూరు పత్తినిది)13- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు అసలే పెరిగిన విద్యుత్ రేట్లతో బేజారుతున్న సామాన్యం జనం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తో ఇంకా సతమత మవుతున్నారు. నిర్దేశించిన సమయానికి బిల్లుల రీడింగ్ తీయకుండా ఆలస్యంగా రీడింగ్ తీయటం వలన అధికంగా యూనిట్స్ పెరిగి స్లాబ్ రెట్లు పెరిగి అధిక చార్జీలు చెల్లించ వలసి వస్తుంది .ఒక్కరోజు బిల్లు లేట్ ఐతే ఫ్యూజ్ పీకేసే అధికారులకు సామాన్యుడి ఆవేదన అర్థం కావటం లేదు. అధిక బిల్లులతో జనం నడ్డి విరుస్తున్నారు. అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇది విద్యుత్ శాఖ నిర్వాకమని వినియోగదారుడు ఆవేదన.

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం మత్తు వేడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పుల్లల చెరువులో ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్సై బత్తుల బాబురావు

నిజం న్యూస్ సెప్టెంబర్ .13 (ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా .పుల్లల చెరువు మండలం పరిమితి కి మించి ఆటోలో ప్రయాణికులతో ఆటోలో నడపవద్దని . ఎస్సై బత్తుల బాబురావు అన్నారు .శుక్రవారం మండల కేంద్రమైన పుల్లలచెరువులో అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు పరిమితికి మించి వేగంతో నడపవద్దని అన్నారు.డ్రైవర్లు ఆటోలో ప్రయాణికులు పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు .ఆటో డ్రైవర్లు పుల్లల చెరువులో ట్రాఫిక్ కు అడ్డం లేకుండా ఆటోలను నిలుపుకోవాలని అన్నారు .ప్రతి డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ లు ఇన్సూరెన్స్ తప్పనిసరి సరిగా కలిగి ఉండాలని అన్నారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

## దండమూడి లో పౌష్టికాహార మాసోత్సవాలు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)13- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం దండమూడి ఓసి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.లక్ష్మి పద్మావతి పాల్గొని మాట్లాడుతూ తల్లులు, గర్భవతులు, చిన్నారులు పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవటం వలన ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. స్టాల్స్ ఏర్పాటు చేసి మాసోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ఎం నయుం భాషా తో పాటు అంగన్వాడి కార్యకర్త పిడి విజయలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కె కోడిసింగి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల అన్న సంతర్పణ..

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 13బి)బిబిబిబిబిబి అల్లూరి జిల్లా

కె కోడిసింగి గ్రామం నందు వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా గ్రామస్తులు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు విష్ణు అవతార విఘ్నేశ్వరుని రూపం తో కొలువు తీరిన వినాయకుణ్ణి పెట్టి చవితి రోజునుండి భక్తి శ్రద్ధలతో పూజలుచేస్తూ

తొమ్మిది రోజులు చవితి సంబరాలు గ్రామంలో జరపనున్నా గ్రామస్తులు ప్రతి సంవత్సరంలాగే స్వామివారి లడ్డు పాట నిర్వహించి ఆ డబ్బులను దైవా కార్యక్రమాలకు ఉపయోగించడం ఇ గ్రామం లో. ఓ ప్రత్యేకత ప్రతి సంవత్సరం గ్రామం ఐక్యతతో వినాయక చవితి సంబరాలు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని గ్రామస్తులు వివరించారు

## చట్రా పల్లి లో జరిగిన ఘటనపై గిరిజన బాధిత కుటుంబాలని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవా లాని. సిపిఐ డిమాండ్..

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరు జిల్లా (సెప్టెంబర్ 13 – అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోనిగాలికొండ పంచాయితీలో గల చట్రా పల్లి.గ్రామంలోఆదివారం బంగాళాఖాతంలో ఏర్పడిన కురిసిన అతి భారీ వర్షానికి.కొండ చర్యలు విరిగిపడి. ఒక చిన్నారి యువతి కుమారి నీ ప్రకృతి.బలి తీసుకుంది . మరో ఒకర్ని కాలు విరిగిపోయింది . ఇద్దరి వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరు ఒకే కుటుంబానికి చెందినవారు. గాయపడిన వారికి సప్పర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో. చికిత్స పొందు తున్నారని.గ్రామస్తులకు భారత కమ్యూనిస్టు పార్టీసిపిఐనాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భర్భంగా. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. బాలేపల్లి వెంకటరమణ గారు చట్రా పల్లి గ్రామ వరద బాధితుల కోసం

అడిగి తెలుసుకున్నారు..ప్రభుత్వం దృష్టికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున వరద బాధితులకు న్యాయం జరిగేలా డిమాండ్ పెడతాననితెలిపారు. యువతి మరణించిన కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని గాయపడిన వారికి నష్టపరిహారం ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని చట్రాపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న 37 గిరిజన కుటుంబాలకు. ప్రస్తుతం నివాసం గృహాలు ఏర్పాటు చేయాలి. మళ్లీ విపత్తు జరిగితే కనుక. చట్రా పల్లి గ్రామము కనుమరుగైపోతుందని. ఆయన హెచ్చరించారు ప్రభుత్వానికి ఏజెన్సీ ఆదివాసి ప్రాంతంలో కురిసిన అతి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ అధికారులు చర్యలు చేపట్టి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని. బాలేపల్లి వెంకటరమణ గారు డిమాండ్ చేశారు.. అల్లూరి జిల్లా

కార్యదర్శి పొట్టికసత్యనారాయణ గారు చట్రా పల్లి గ్రామస్తులతో మాట్లాడుతూ.ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...

గాయపడిన వారికి పూర్తిగా నయమయ్యే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతులు పెంచుకునే మూగజీవులు పాడి పశువులు మేకలు గొర్రెలు. మూడు పశువుల సాలలు భారీ స్థాయిలో 76 మూగజీవులునష్టపోయాయి. ఆరు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి దీన్ని ప్రభుత్వమే నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన గిరిజనులకు ఆదుకోవాలని. ఆయన డిమాండ్ చేశారు. ఈ గ్రామస్తులకు. కొత్తగా ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి హౌసింగ్ ఇళ్లలను ప్రభుత్వమే మంజూరు చేసి కట్టివ్వాలని అయన డిమాండ్ చేశారు.ఆర్ వి నగర్ నుండి. భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి. చాలా అధ్వానంగా ఉంది. సీలేరు దారకొండ పరిసరాల ప్రాంతాల ప్రజలు ఆఫీసుల పనుల నిమిత్తము గూడెం రావాలన్న పాడేరు వెళ్లాలన్న. ప్రధాన రహదారి సమస్య చాలా అధ్వానంగా ఇబ్బందిగా ఉంది. ఈ రహదారి పనులను త్వరగా పూర్తిచేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దేశగిరి కృష్ణ పాడల్ గారు సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇంగువ రామారావు గిరిజన సమైక్య మండల అధ్యక్షులు సతీష్ మాజీ సర్పంచ్ రాజు గారు శాఖ కార్యదర్శి వంతల రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్న వయసైన పెద్ద మనసు

నిజం న్యూస్ కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 13) గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఊరు మొత్తం ధ్వంసమై మొత్తం ఆస్తి నష్టం గృహాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆ గ్రామానికి చిన్న వయసు అయిన పెద్ద మనసు చేసుకొని చట్రపల్లి. బాధితులకు ..కోరపల్లి ఎంపీపీ . స్కూల్ విద్యార్థులు.. ఏదో వారికీ తోచిన సహాయం నష్టపోయిన బాధితులకు ఇవ్వాలని బాధితులకు అందచేశారు. ఇలాంటి మంచి పనులకు ప్రోత్సహించన. మంచి విద్యాబుద్ధుడు మంచి నడవడికనీ నేర్పిస్తున్న ఎంపీపీ. స్కూల్ ఉపాధ్యాలు. రవి. సురేష్ , పిల్లలకు పలువురు అభినందనలు తెలిపారు

## పంటలను పరిశీలించిన వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 13) తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఏ అప్పలస్వామి, సీనియర్ శాస్త్రవేత్త డా.బాల హుసేన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మధు జీకే వీధి మండలంలోని గూడెం పాతవీధి, దుస్చర్ల పాలెం, రింతాడ గ్రామాలను సందర్శించారు. చింతపల్లి పరిసర గ్రామాలైన చౌడుపల్లి, బయలు కించంగి, గంజి గడ్డ గ్రామాలను సందర్శించారు. వరద ప్రభావం వలన కొన్ని వరి పొలాలలో ఇసుకమేట వేయగా మరికొన్ని వరి పొలాల్లో పోషక లోపం వలన ఆకుల ఇరుపు రంగులోకి మారడం గమనించారు. కాంటూరు సేద్య పద్ధతిలో రైతులు వరి సాగు చేస్తారు. వరి నాటిన 20 నుంచి నెల రోజుల పొలాలలో ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పొటాష్ ఎరువులను వేయవలసిందిగా రైతులకు శాస్త్రవేత్తలు తెలియజేశారు. పోషక లోపం అధికంగా ఉండడం వలన రైతులు కచ్చితంగా పొటాష్ ఎరువును వేయాలని సూచించారు. ఒకవేళ పెట్టుబడి ఎక్కువ అవుతుంది అనుకున్న పక్షంలో కనీసము పొటాష్ సాలిబులైజింగ్ బ్యాక్టీరియా జీవన ఎరువు నైనా ఎకరాకు అర లీటర్ చొప్పున 100 కిలోల దిబ్బ ఎరువులు కలిపి పొలంలో చల్లవలసిందిగా సూచించారు.

## చట్రాపల్లి బాధితులను పరామర్శించిన ఎంపీ,జడ్పీ చైర్పర్సన్

క్షతగాత్రులకు తక్షణ సాయం చేయాలి మాజీ ఎమ్మెల్యే డిమాండ్

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 13

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామస్తులను అరుకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజారాణి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సపర్ల గ్రామం వెళ్లి నిర్వాసితులను పరామర్శించారు.తమకు నష్టం జరిగింది, ఆపదలో ఉన్నాం, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వస్తున్నారు హామీలు ఇస్తున్నారు తప్పా తాత్కాలికంగా అయినా తమకు నీడ అందించడం లేదని ఇంకా ఎన్ని రోజులు ఇలా పునరావాసంలో ఉండాలని గూడెంకొత్తవీధి మండలం చట్రాపల్లి వరద బాధితులు వారికి విజ్ఞప్తి చేశారు. అరకు ఎంపి తనూజారాణి, ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శుక్రవారం గూడెంకొత్తవీధి మండలంలో పర్యటించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయం కారిపోతోందని కొత్త భవనం మంజూరు చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. అనంతరం సప్పర్లను సందర్శించారు. చట్రాపల్లి బాధితులను పరామర్శించి వారికి నగదుతోపాటు దుస్తులు, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. బాధిత గిరిజనులతో మాట్లాడుతుండగా తాము ఇంకా ఎన్ని రోజులు ఈ పునరావాస కేంద్రంలో ఉండాలని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎంపీ తనూజారాణి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సమయం తీసుకుంటుంది కాబట్టి అత్యవసరంగా కంటైనర్ గృహాలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. శాశ్వత ప్రాతిపదికన ఆదర్శ కోలనీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. మీకు న్యాయం జరిగేవరకు కూటమి ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ చట్రాపల్లి బాధితులను పునరావాసంలో వదిలేయడం సరికాదన్నారు. ఫార్మ కంపెనీలో చనిపోతే రూ. కోటి రుపాయలు పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం గిరిజనులు ప్రమాదంలో చనిపోతే కేవలం రూ. 5లక్షలు ప్రకటించడం సరికాదన్నారు. గిరిజనులను చులకనగా చూడవద్దని పేర్కొన్నారు. బాధిత గిరిజనులను పునరావాసం నుంచి బయటకు వచ్చేలా వెంటనే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చట్రాపల్లి బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులు ధైర్యంగా ఉండాలని వైసిపి పార్టీ నిర్వాసితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి, చింతపల్లి ఎంపీపీలు కుమారి, అనుషాదేవి, చింతపల్లి జడ్పీటీసీ బాలయ్య, జీకేవీధి సర్పంచి సుభద్ర, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైకాపా యువజన విభాగం నాయకుడు శెట్టి వినయ్, వైకాపా చింతపల్లి మండల అధ్యక్షుడు మోరి రవి పాల్గొన్నారు.

## వరద బాధితులకు మోడరన్ విద్యాసంస్థల తరపున విరాళాల సేకరణకు శ్రీకారం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)సెప్టెంబర్ 13..నిజం న్యూస్...

విజయవాడ వరదబాధితుల సహాయార్థం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి. వి. రావు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిన విరాళాల సేకరణకు మోడరన్ జూనియర్ కాలేజీ నందు కామర్స్ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న ఈత. కృష్ణవేణి కుమార్తె సాయి తనూష మొట్టమొదటి విరాళంగా 500అందజేసింది. ప్రస్తుతం సాయి తనూష 4వ తరగతి చదవడం విశేషం. ఈ సందర్భంగా తనూషాను అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ అభినందించారు.అనంతరం రావు మాట్లాడుతూ.. చిన్నారి తనూష స్ఫూర్తితో ఈ కార్యక్రమం మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రావు మాట్లాడుతూ.. చిన్నారి తనూష స్ఫూర్తితో ఈ కార్యక్రమం మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రావు మాట్లాడుతూ.. చిన్నారి తనూష స్ఫూర్తితో ఈ కార్యక్రమం మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తమ సంస్థ తరపున విరాళాలతో పాటు ప్రజల నుండి కూడా విరాళాలు సేకరించి మొత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తామని తెలిపారు.

# "ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని" వాగు దాటుతున్న గిరిజనులు

**అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మాకు రెండు బ్రిడ్జిలు నిర్మించగలరని ఆయా గ్రామస్తుల ఆవేదన**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 13)

అల్లూరి జిల్లా జి, కె వీధి మండలం ఎ, దారకొండ పంచాయితీకి చెందిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాల ఇబ్బంది పరిస్థితి ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేస్తున్నారు, సిరిబల మెయిన్ రోడ్డు నుండి చామగెడ్డ గ్రామం మీదుగా అమ్మవారి దారకొండ పంచాయితీ, గొల్లపల్లి, పబ్బంపల్లి గ్రామం వరకు సుమారు 20 కి,, రహదారి బిటి రోడ్డువెయ్యాలని అలాగే ఈ రహదారి మధ్యలో 2, బిడ్జిలు నిర్మించలనీ మా మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలకు వెళ్ళుటకు ఇదే రహదారి అని వేరే మార్గం లేదు, అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కాలువలు దాటి నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాల, గర్భిణీ స్త్రీలు, ఆరోగ్యంబగులేనీ వారు సిరెస్ పేషెంట్లకు గానీ అంబులెన్స్, బైక్ లు ఎటువంటి వాహనాలు రావాలన్న చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అందుకు జిల్లా కలెక్టర్ అధికారి వారు , ఐటిడిఎ పిఓ అధికారి వారు మయందూ దయ ఉంచి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తారని కోరుతున్నాము, బీట్ రోడ్డు రెండు బ్రిడ్జిలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, పొత్తూరు కొండలరావు, వంచుల పంచాయితీ. కోరారు

# సీఎం సార్... మా ప్రాంత ఆదివాసి ప్రజలను మీ తోటి మనుషులుగా గుర్తించండి!

**తుఫాను పోయి ఐదు రోజులవుతున్న సహాయక చర్యలు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యమే మా శాపమా!! అని ఆదివాసి యువకుడు మడపల సోమేశ్ కుమార్ ఆవేదన...**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 13)

అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గత ఐదు రోజుల నుంచి క్షోభ స్థితిలో అనుభవిస్తున్న ధారకొండ, గుమ్మిరేవుల,దుప్పులవాడ, అమ్మవారి దారకొండ గ్రామ పంచాయతీ చెందిన ప్రజలు చిమ్మ చీకట్లో బిక్కుబిక్కుమని జీవిస్తున్నారు.తుఫాను పోయి ఐదు రోజులైనా ఈ ప్రాంతాన్ని పట్టించుకునే పాలకులు/అధికారులు లేరా? అదే మైదాన ప్రాంతంలో జరిగితే ముఖ్యమంత్రి నుంచి సర్పంచ్ దాకా,కలెక్టర్ నుంచి పంచాయతీ కార్యదర్శి దాకా తీవ్ర వేసి యుద్ధ ప్రతిపాదిక సహాయక చర్యలు అందిస్తారని రింతాడ గ్రామానికి చెందిన మడపల సోమేశ్ కుమార్ అనే ఆదివాసీ యువకుడుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నాను.తుఫాను కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో అంత అతలకూతలమై రహదారి సౌకర్యం లేక ప్రజల బాహ్య ప్రపంచంతో సంబంధం లేక అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే కనిపించడం లేదని, ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసమైందని అందరికీ తెలిసిన... చట్రాపల్లిలో విరిగిపడిన కొండ చర్యల ఘటనకు స్పందించి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పర్యటన వచ్చి వెళ్లి మూడు రోజులు అవుతున్న యుద్ధ ప్రాతిపదిక సహాయక చర్యలు అన్నారు ఏవి? కానీ ఏజెన్సీ ప్రాంతమంతా వదిలేసి అధికారులు చట్రపల్లి విషయానికే దృష్టి సాధించడం ఏమిటి అని వాపోయారు.

దారకొండ,దుప్పులవాడ, గుమ్మిరేవుల,అమ్మవారి దారకొండ గ్రామపంచాయతీలకు సహాయక చర్యలు అందించడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.ఈ ప్రాంతం మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కోల్పోయి, కరెంటు లేక,మంచినీళ్ల లేక, సరైన వసతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.లి పదిమందికి అన్నం పెట్టే ఆదివాసి రైతులం మేము. అలాంటిది మా పొలాలు ఇసుక,రాళ్లు,కర్రలతో నిండిపోయి ఉన్నాయి.పంట పోయింది,పశువులు కొట్టుకుపోయాయి,ఇల్లులు నీటితో మునిగిపోయాయి. అయినా పట్టించుకునే నాధుడే లేడు..

ఇదే నష్టం మైదాన ప్రాంతంలో జరిగితే వెంట వెంటనే సహాయక చర్యలు చేపట్టి, పరిహారం అందించి ఆదుకొని శభాష్ అనిపించుకునేవారు.మరి ఈ ప్రాంత ఆదివాసుల బాధలు కనిపించడం లేదా అని అన్నారు.లి

కనీసం ఆదివాసి ప్రజలను మీ తోటి మనుషులుగా గుర్తించి... ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారు తక్షణమే స్పందించి తుపాన్ కారణంగా చీకట్లో జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజలను విముక్తి కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదివాసి ప్రాంత ప్రజలందరి తరపున రింతాడ గ్రామానికి చెందిన యువకుడు మడపల సోమేష్ కుమార్ (మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు) వేడుకుంటున్నాను.

# చట్రాపల్లి గ్రామంలో చనిపోయిన మేకలు ఆవులు కోళ్లు వల్ల దుర్గంధం వెదజల్లుతుంది

- **తక్షణమే వాటిని తొలగించి పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలి.**
- **భారీ వర్షానికి నష్టపోయిన ఆదివాసులకు మోడల్ కాలనీ నిర్మించాలి. తక్షణమే షెడ్లు నిర్మాణం చేయాలి.**
- **మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షలు, గాయపడిన వారికి రెండున్నర లక్షలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి.**
- **భారీ వర్షానికి కొట్టుకుపోయిన చట్రాపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం బృందం పర్యటన.**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 13)

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ భారీ వర్షానికి కొట్టుకుపోయిన చట్రాపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షులు ధర్మన్న పడాల్ జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి,రాంబాబు గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు బృందం పర్యటించి బాధితులను పరామర్శించి గ్రామాన్ని సందర్శించి పరిశీలించడమైనది.

ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ బాలదే మాట్లాడుతూ గత ఆదివారం అర్ధరాత్రి భారీ వర్షానికి చత్రపల్లి గ్రామం కొట్టుకుపోయిందని ఆరు ఇల్లులు పూర్తిగా కొట్టుకుపోయిందని మరో నాలుగు ఇల్లులు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఒక కిరణా షాపు పూర్తిగా కొట్టుకుపోయిందని కొర్ర కుమారి ఆదివాసి మహిళ మృతి చెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాలతో విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని మృతి చెందిన కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా గాయాలైన వారికి రెండున్నర లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామంలో సుమారు 70 మేకలు 8 పశువులు వందలాది కోళ్లు చనిపోయాయని ఒక్కొక్క మేకకు 10 వేలు , ఒక్కొక్క పశువులకు 25 వేలు, ఒక్కొక్క కోళ్లకు 500 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని,ఆదివాసి రైతులు సాగు చేస్తున్న రాజ్మా చిక్కుళ్ళు సుమారు ఐదు టన్నులు నేలపాలు అయిందని వీటిని సమగ్రంగా అంచన వేసి ప్రతి ఆదివాసి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని, ఇల్లు సర్వం కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ షెడ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, గ్రామంలో చనిపోయిన మేకలు ఆవులు కోళ్లు వల్ల దుర్గంధం తీవ్రంగా ఉందని తక్షణమే పారిశుద్ధ్య పనులు చేయాలని ఇప్పటికీ ఆ గ్రామంలో అరకుర మాత్రమే పారిశుధ్య పనులు ఇతర సహాయక చర్యల పనులు జరిగాయని పూర్తిస్థాయిలో గ్రామంలో సహాయక చర్యలు మరియు పారిశుధ్య పనులు చేయాలని భారీ వర్షం కారణంగా చట్రాపల్లి గ్రామస్తులు సర్వం కోల్పోయి పంట పొలాలు కొట్టుకుపోయాయని ఆ గ్రామంలో ఆరు నెలల పాటు 2025 జనవరి వరకు ఉచితంగా బియ్యం కందిపప్పు ఇతర నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని, పూర్తిగా ఇల్లు ధ్వంసమైన కుటుంబాలకు ప్రభుత్వ ఆధారాలు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, భూమి పట్టాలు ఇతర ధ్రువపత్రాలు తక్షణమే పునరుద్ధరణ చేయాలని పునరావాస కేంద్రంలో బిపిడి బియ్యం వండి పెట్టాలని త్రాగడానికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ప్రభుత్వానికి ప్రభుత్వ ఉన్నత అధికారులకు డిమాండ్ చేసింది.ఈ పర్యటనలో గాలికొండ మాజీ సర్పంచ్ గెమ్మెలి మల్లేశ్వరి, చందర్రావు, కృష్ణచంద్ర, భూపతి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీతారాం ఏచూరి గారి ఆశయ సాధానే మా లక్ష్యం

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కుమార్**

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)సిపిఎం, సీఐటీయు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘనంగా పూల దండ వేసి, నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు, ప్రగతిశీల ఉద్యమానికి మరియు దేశానికి తీరని లోటు 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన తను యూనివర్శిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977-78 వరుసగా 3 సార్లుజె.ఎన్.యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బాలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బహుట ఎగురవేసిందని తెలిపారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు.ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయన ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణం భారతదేశంలోని పీడిత తాడిత వర్గాల ప్రజలకు దిగ్భ్రాంధాన్ని గురిచేసిందని అన్నారు. ముఖ్యంగా తన చివరి దశబ్ద కాలంలో ఫాసిస్టు మతోన్మాద శక్తుల నుండి దేశ ప్రజలను చైతన్యం చేస్తూ, పార్లమెంట్లో అ ప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ, చైతన్యం వైపు నడిపించిన గొప్ప రాజకీయ యోధుడు తను మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షకార్యదర్శి వర్మెల్ మల్లయ్య , సావనపెల్లి రాములు, ఉపాధ్యక్షులు బిగుల్ల అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి సామ నరసింహారెడ్డి, %ణ్ళీ×% మండల కార్యదర్శి పినకాశి నాగరాజు, నాయకులు మంద రవి, బత్తుల ఎల్లయ్య, కుంబల పోచవ్వ, సొల్ల తారవ్వ, మ్యాక నర్సయ్య, పల్లె శ్రీను, మచ్చ హన్మంతు, బట్టు రాజమౌళి, తానెయ్, మహేష్ లు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హౌస్ అరెస్ట్

**- అర్ధరాత్రి నుండి ఎమ్మెల్యే ఇంటి ముందు పహారా.**
**- ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1( నిజం న్యూస్ )ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించిన పోలీసులు.ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు.. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం బండారి లక్ష్మారెడ్డి,

# ఉప్పల్ సబ్ స్టేషన్ విద్యుత్ సప్లై లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, ( నిజం న్యూస్) ఉప్పల్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ భగయత్ సబ్ స్టేషన్ నుండి సప్లై అయ్యే విజయపురి కాలనీ సాయిరాం కాలనీ సాయిబాబా కాలనీ భగయత్ లేఔట్ ఆరెంజ్ రియాలిటీ బొప్పనిచెరువు కట్ట మైసమ్మ టెంపుల్ లైవ్ సృజన స్కూల్ లైన్ 11 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అలాగే 11:30 నుండి 12 గంటల వరకు ఉప్పల్ భగయత్, కాలభైరవ స్వామి టెంపుల్ లైవ్ టి ఎన్ ఆర్ లైన్ హెచ్ఎండిఏ ఏరియాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏయి బి కిరణ్ కుమార్ రెడ్డి ఉప్పల్ భగయత్ తెలియజేశారు

# హబ్సిగూడ డివిజన్ విద్యుత్ సరఫరా లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, ( నిజం న్యూస్) అప్సిగూడ డివిజన్ మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం కానుంది అని హబ్సిగూడ సెక్షన్ 11 గంటల నుండి 11:30 వరకు కాకతీయ నగర్ అప్సిగూడ స్ట్రీట్ నెంబర్ వన్ అండ్ టు హరిజన బస్తి హెచ్ఎంటి నగర్ ఎంజిఆర్ఐ సబ్ స్టేషన్ నుండి సప్లై అయ్యే హైకోర్టు కాలనీ బాపూజీ నగర్ హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 2 నుండి రోడ్ నెంబర్ 12 వరకు ఏరియాలలో 12 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగానుందని హబ్సిగూడ ఏ ఏ ఈ ఎం రామిరెడ్డి తెలియజేశారు

# జిల్లా కమ్యూనిటీ మేనేజ్డ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకై భవన పరిశీలన

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)బీ జిల్లా మహిళా సంఘాల నిర్వాహన శిక్షణ కేంద్రం ఏర్పాటుకై భవనం యొక్క స్థితిగతులను డిఆర్డిఓ ఉమాదేవి , అదనపు డిఆర్డిఓ భీమయ్యలు పరిశీలించారు. అదేవిధంగా మండల మహిళా సమాఖ్యలో జరిగిన ఈసీ సమావేశానికి డిఆర్డిఓ ఉమాదేవి , అదనపు డిఆర్డిఓ భీమయ్యల తోపాటు డిపిఎంలు భాష , అరుణమ్మ, వివిధ గ్రామాల అధ్యక్షుర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధిలో మహిళలను ప్రోత్సహించాలని నూతన వ్యాపార సంస్థలు మహిళలు ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన నైపుణ్యత కొరకు.. సంఘాల బుక్ కిపర్ల శిక్షణ లీడర్ షిప్ క్వాలిటీస్ బ్యాంకర్లకు ఈజీఎస్ పనిచేసేటువంటి మహిళలకు వివిధ రకాల జీవనోపాదుల పైన శిక్షణ ఏర్పాటు చేయుటకు సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి , అదనపు డిఆర్డిఓ భీమయ్యల తోపాటు డిపిఎంలు భాష , అరుణమ్మ, శ్రీనిధి మేనేజర్ వరలక్ష్మి , ఏపీఎం రాజశేఖర్ రెడ్డి , వివిధ గ్రామాల అధ్యక్షుర్లు మహిళా సంఘ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎక్స్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్రచికిత్స "అవెక్ క్రానియోటమి" విజయవంతంగా పూర్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 ( నిజం న్యూస్ ) ఆధునిక వైద్య శాస్త్రంలో మరో ముందడుగుగా, టి ఎక్స్ ఆసుపత్రి వైద్యులు 26 ఏళ్ల యువకుడిపై అరుదైన క్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ రోగి రోజుకు 5-10 సార్లు వచ్చే నిరంతర ఫోకల్ సీసర్స్ ( మూర్చ వ్యాధి) తో బాధపడుతు ఉండేవారు. రోగికి ప్రసంగ ప్రాంతానికి సమీపంలో ఉన్న మెదడులో ట్యూమర్ ఉండటం గుర్తించారు, ఇది శస్త్రచికిత్స సమయంలో దెబ్బతింటే శాశ్వత ప్రసంగ లోపం వచ్చే ప్రమాదం ఉంది. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల నేతృత్వంలోని వైద్య బృందం అప్రమత్తంగా 'అవేక్ క్రానియోటమీ' అనే ప్రత్యేక శస్త్రచికిత్సను ఎంచుకుంది. ఈ విధానం ముఖ్యంగా ప్రసంగ మరియు మోటార్ నియంత్రణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ట్యూమర్లను తొలగించేందుకు ఉపయోగిస్తారు. 'అవేక్ క్రానియోటమీ'లో రోగి శస్త్రచికిత్స జరుగుతున్నప్పుడు పూర్తిగా మెలుకవలో ఉంటారు, తద్వారా ప్రసంగం మరియు మోటార్ క్రియలను పరిశీలిస్తూ, పరీక్షలు చేస్తూ, శస్త్రచికిత్స కొనసాగించవచ్చు.డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, మిస్టర్ రవీంద్ర రెడ్డి ల మేనేజ్మెంట్ బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది.న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల మరియు టి ఎక్స్ గ్రూప్ ఆసుపత్రుల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ వోడ్నాల మాట్లాడుతూ ట్యూమర్ పూర్తిగా తొలగించబడింది, రోగి ప్రసంగం లేదా మోటార్ విధులు ఏవీ దెబ్బతినలేదు. శస్త్రచికిత్స తర్వాత మూడు వారాల పాటు రోగికి ఎలాంటి సీజర్స్ రాలేదు, అలాగే అతను పూర్తిగా కోలుకున్నారు.ఈ అవేక్ క్రానియోటమీ టి ఎక్స్ ఆసుపత్రుల లోని అధునాతన వైద్య శక్తులను చాటిచెప్పింది. ప్రమాదకర న్యూరాలజికల్ కేసులను నిర్వహించడంలో మా బృందం రోగుల భద్రత మంచి ఫలితాల కోసం కట్టుబడి ఉంది. ఇది మా ఆసుపత్రి కొత్త ప్రామాణికాలను సృష్టిస్తోంది, అని శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో పలు వినాయక మండపం పూజలలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13( నిజం న్యూస్ ) వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగానాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ , ఎర్రకుంట , ఎచ్ఎంటి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి,కృష్ణ రెడ్డి , నూతలకంటి రాజు , రామకృష్ణ ,మహేష్ యాదవ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సునీల్ రెడ్డి , టోనీ , మునీర్ ,షహీద్ ,బాలరాజ్ ,నరేష్ ,నరేష్ వెంకటేష్ ,షరీఫుద్దీన్ ,కొత్త వెంకటేష్ గౌడ్ ,పాల్గొన్నారు

# చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హౌస్ అరెస్ట్

**- అరెస్టులకు అధరం కేసులకు బెదరం : కార్పొరేటర్ బన్నాల,**
**- అర్ధరాత్రి నుండి కార్పొరేటర్ ఇంటి ముందు పోలీస్ పహారా.**
**- ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, ( నిజం న్యూస్)బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్.ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించిన పోలీసులు.ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు.. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం,అరెస్ట్ అయిన వారిలో ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ ,ముద్దం శ్రీనివాస యాదవ్, రామానుజన్, బాణాల నారాయణరెడ్డి ,శ్యామ్, బాలు,

# విఖ్యాత కవి సంస్కృతాంధ్ర పండితులు అవధాని దాశరథి పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 13( నిజం న్యూస్)అయాచితం వారి జీవన రేఖలు సంస్కృతాంధ్ర భాషల్లో 50కిపైగా రచనలు సంస్కృతాంధ్ర విద్వత్కవి, అష్టావధాని డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ 17 జూలై 1956లో కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి గ్రామంలో జన్మించారు. 1969లో సంస్కృత విద్యాభ్యాసం చేస్తున్న రోజుల్లోనే సంస్కృతం, తెలుగులో పద్య, గేయ రచ నలు చేయడం ప్రారంభించారు. 1970లో కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామి తిరుమల శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థిగా ఉన్న శర్మ సంస్కృత శ్లోకాలతో స్వాగతం పలకడంతో ఆయన ఆశ్చర్యపోయారు. అభినందించి మంచి కవిగా పేరు తెచ్చుకుంటావని ఆశీర్వదించారు. తర్వాత శర్మ తన పాండిత్య ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగారు. సంస్కృతం, తెలుగు భాషల్లో 50కిపైగా రచనలు ప్రచురితమయ్యాయి. వచన, గేయ, పద్యసంకలనాలు, శతకాలు, ఖండకావ్యాలు, విమర్శలు ఉన్నాయి.

## ఓయూలో ప్రాచ్యభాషా పీఠాధిపతిగా సేవలు..

కామారెడ్డిలోని ప్రాచ్యవిద్యాపరిషత్తు ప్రాచ్య కళాశాలలో 1977 నుంచి సంస్కృత విభాగాచార్యులుగా, అనంతరం ప్రధానాచార్యులుగా పనిచేసి 2014జూలైలో నటేశ్వరశర్మ పదవీ విరమణ చేశారు. 2011నుంచి 2013వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రాచ్యభాషా విభాగానికి పీఠాధిపతి(డీన్)గా సేవలు అందించారు. ఆయన సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. అంతర్యామి శీర్షికతో చేసిన రచనలు పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇటీవల ఆయన సంస్కృత సంగీత రూపకం 'నాగిని' పేరుతో హైదరాబాద్ ఆకాశవాణిలో ప్రసారమై రామప్ప దేవాలయ శిల్పకళా వైభవాన్ని చాటింది. విద్యార్థి దశలో రాసిన వచన కవితా సంపుటి 'విక్రాంతిగీతి' దాశరథి ప్రశంసలు అందుకుంది. అవధాని శశాంక, శతావధాని సమ్మన్నగారి లక్ష్మీనరసింహశర్మ అవధానాలతో స్ఫూర్తి పొందిన శర్మ డాక్టర్ రంగనాథ వాచస్పతితో కలిసి జంట అవధానాలు చేశారు. నటేశ్వరశర్మ తొలి గేయసంపుటి 'వసంతకుమారి'(1981). ఖండకావ్యాలలో సమయవిలాసిని, పంచశరీయం, సౌదామినీ విలాసం, చుక్కలు, చైత్రరథం, ఆటవెలది, జీవనయానం విశిష్ట రచనలుగా పేరుకెక్కాయి. వ్యావహారికభాషలో రాసిన 'కవితాశతకం'.. శ్రీశ్రీ రచన 'సిరిసిరిమువ్వ' శతకాన్ని తలపిస్తుంది. ఆయన విశిష్ట సాహిత్య సేవలను గుర్తించిన 'భక్తిసాధనమ్' ఆధ్యాత్మిక సంస్థ గజారోహణ పురస్కారంతో సత్కరించింది.

## వందకుపైగా అష్టావధానాలు...

నటేశ్వరశర్మ రచించిన అభిజ్ఞాన శాకుంతలానికి పద్యానువాద ప్రబంధం 'శకుంతల'కు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఉత్తమ కావ్యపురస్కారం లభించింది. దేశభక్తి కవితా సంపుటి 'భారతీ ప్రశస్తి'కి జాతీయ సాహిత్య పరిషత్తు పురస్కారం అందుకున్నారు. రుతువుల సోయగాలను వర్ణిస్తూ రచించిన 'రుతుగీత'కు ఉత్తమ కావ్యపురస్కారం వరించింది. తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని ప్రస్తుతిస్తూ సంస్కృతంలో రాసిన తెలంగాణ సుప్రభాత'తెలంగాణ' మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురితమై పాఠకులను ఆకట్టుకున్నది. రాష్ట్రావిర్భావం తర్వాత 33 జిల్లాల ప్రత్యేకతలను తెలుపుతూ రాసిన పద్యాలు ఈ నేల విశిష్టతను చాటాయి. సంస్కృతాంధ్ర భాషల్లో శర్మ నూటికిపైగా అష్టావధానాలు చేశారు. అవధాన ప్రతిభకు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారం లభించింది. ఆదిశంకరాచార్యులు రచించిన 'సౌందర్యలహరి'పై పరిశోధనలకుగాను 1994లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా, స్వర్ణపతకం అందుకున్నారు. ఆముక్తమాల్యదపై ఆయన విమర్శనా గ్రంథం ప్రామాణికమైంది.

## సత్కారాలు.. పురస్కారాలు..

రంజని-విశ్వనాథ పద్యకవితా పురస్కారం(2009), కిన్నెర ఆర్ట్ థియేటర్ వారి వచన కవితా పురస్కారం(2010), కిన్నెర-కుందుర్తి వచన కవితా పురస్కారం(2011), రాష్ట్రకవి జొగేటి ధార్మిక సాహితీ పురస్కారం(2012), తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అవధాన కీర్తిపురస్కారం(2012), సర్వవైదిక సంస్థానం విశిష్టకవి పురస్కారం(2013), తెలంగాణ పద్య సాహిత్య పురస్కారం(2013), శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి ఉత్తమ పద్యకవి పురస్కారం(2014), తేజ ఆర్ట్ క్రియేషన్స్ నుంచి విశిష్టకవి పురస్కారం (2014), విశ్వసాహితి విశిష్ట సాహిత్య పురస్కారం(2014), భక్తి టీవీవారి ఆధ్యాత్మిక సేవా పురస్కారం(2014), తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అవధాన ప్రతిభా పురస్కారం(2015), ఇందూరు అపురూప సాహితీ పురస్కారం(2016), వర్ధల్ సరస్వతీ క్షేత్రం వారి 'అవధాన భారతి' పురస్కారం(2020), మల్లినాథసూరి కళాపీఠం వారి 'మహోపాధ్యాయ' పురస్కారం(2021), డీవీఎల్ఎన్ శాస్త్రి స్మారక సాహితీ పురస్కారం(2021), కోటంరాజు స్మారక సాహితీ పురస్కారం(2021) వంటి పురస్కారాలు ఎన్నింటినో నటేశ్వరశర్మ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మక దాశరథి పురస్కారంతో అయాచితం నటేశ్వర శర్మ ను ఘనంగా సన్మానించింది.అయాచితం వారి నిర్యాణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు., ఇటీవలే వారి పరిశోధన రచన సౌందర్యలహరి సౌందర్యం గొప్ప కావ్యాన్ని దర్శనమ్ ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరణ ఉత్సవం జరుపుకుంది.

**సేకరణ అనుదీప్**

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**- జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (నిజం న్యూస్)సోషల్ ఫోరంనారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర విద్యా ప్రమాణాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని హాజరై మాట్లాడుతూవిద్యార్థులలో ఉత్తమ విలువలను పెంపొందించి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విషయ అవగాహన తరగతుల వల్ల ఉపాధ్యాయులలో విషయ సామర్థ్యం పెంపొంది విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని సోషల్ ఫోరం కృషిని కొనియాడారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను విద్యార్థులతో అమలు చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యా ప్రమాణాలపై సోషల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రతంగపాణిరెడ్డి చక్కగా అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓ శ్రీనివాస్ సోషల్ ఫోరం నాయకులు శ్రీనివాస్ గౌడ్, విష్ణు, నవ్యశ్రీ, అనిల్ కుమార్,అంజయ్య నరసింహ, భీంశెన్, సర్సాప్ప, రాములు, అయ్యప్ప రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్,లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, గీతాంజలి, సునీత, నర్సింహా రెడ్డి, రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవసర్ క్షత్రియ సమాజం వారి గణేష్ ఉత్సవాలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 ( నిజం న్యూస్) నారాయణపేట లో భావసర్ సమాజం వారు సరఫ్ బజార్ దత్తాత్రేయ ఆలయం లో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజూ రాత్రి గణనాథుని పూజలు చేసి సంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిన్న రాత్రి కర్యకమంలో భాగంగా దుస సీతారాములు,పద్మజ సమాజంలో ఉన్న మహిళలకు చైతన్య పరుస్తూ పిల్లలను జాగ్రత్తగా పెంచాలని మరియు లవ్ జిహాద్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు నింకర్ రమేష్, ఘనతే సురేష్, రఘువీర్, భరత్ కుమార్, లక్షమన్,ఆనంద్ ఇతర పెద్దలతో పాటు మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్

రామగుండం సెప్టెంబర్ 13, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్-ఎస్(స్పాన్) లో భాగంగా ..తేదీ:12-9-2024 నుండి, వీసి మరియు ఎండి ఆదేశాల మేరకు,గోదావరిఖని డిపో నందు మెడికల్ క్యాంపును ఆర్టీసీ ఉద్యోగుల, బ్రాగ స్వామ్యులకు మొదటిసారిగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. వైద్య పరీక్షలు నిర్వహించడం వలన ఉద్యోగుల కుటుంబాల ఆరోగ్య స్థితులు మెరుగుపరచుకోవడానికి, దోహదపడుతుంది.ఇట్టి క్యాంపులో వివిధ వైద్య సేవలు, అదించబడుతున్నాయి. ఇట్టి కార్యక్రమంలో..డిపో మేనేజర్ నాగభూషణం,ఏ ఎస్ (ఎఫ్) నోడల్ ఆఫీసర్ సంధ్యారాణి, సూపరిండెంట్ శంకరయ్య, సెక్షన్ ఎడిసి కేఆర్ రెడ్డి, డిపో హెల్త్ వాలంటరీలు, నల్ల సంపత్, వంగ సృజన, స్వామి మరియు కాల్ హెల్త్ టీం మెంబర్లు పాల్గొన్నారు.

## గోదావరిఖని పట్టణంలో గంజాయి నిర్మూలన ధ్యేయంగా.. పట్టణములో స్పెషల్ డ్రైవ్..

రామగుండం సెప్టెంబర్ 13, నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,ఏ సి పి గోదావరిఖని ఆధ్వర్యంలో..అన్ గోదావరిఖని పట్టణంలో గంజాయి నిర్మూలన ధ్యేయంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది.గత కొద్దిరోజుల నుంచి గంజాయి అమ్మేవారు గంజాయిని చాక్లెట్ల రూపంలో మరియు ఇతర రూపంలో అమ్ముచూ..ఉన్నారు.అట్టి నేర కార్యకలాపాలను అణిచి వేయాలని, గోదావరిఖని పట్టణంలో గల విద్యాసంస్థల దగ్గరలోని బేకరీలను మరియు సూపర్ మార్కెట్లు మరియు కిరాణం దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కే.రమేష్, ఎస్ ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఏ. ఇంద్రసేనారెడ్డి,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్.

## అంతర్గం మండల కేంద్రం లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

రామగుండం సెప్టెంబర్ 13,నిజం న్యూస్. బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభత్వ నమోదు కార్యక్రమం అంతర్గం మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు బాణాల స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సభ్యత్వ నమోదు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి క్యాతం వెంకటరమణ హాజరై ప్రసంగించారు. దేశం ధర్మం కోసం పరితపించే వారిని, బీజేపీ లో చేర్పించాలని అన్నారు. ప్రపంచం లోనే అత్యధిక మెజారిటీ సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు.ప్రతి బూత్ లో 200 మంది సభ్యులను చేర్పించాలని,మోడీ చేసిన పనులను వివరిస్తూ ప్రజలను బీజేపీలో భాగస్వాములను చేయాలనీ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడకుంట సుభాష్,శక్తి కేంద్రం అధ్యక్షులు బరుపటి నారాయణ, కందుల సత్తయ్య, జనగామ సాగర్,సామాల కుమార్,దుర్గం రామకృష్ణ,రాజశేఖర్, అనిల్ రెడ్డి మరియు బూత్ అధ్యక్షులు బాలసాని సత్తయ్య, మణి,సుదర్శన్,అంజి, మురుగేషన్, మల్లయ్య,బొంతు రఘు,పెద్దపల్లి గంగారామ్ శ్రీకాంత్ తదితరులు పాల్గున్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలి

స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 13, (నిజం న్యూస్) వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఇతర రంగాల్లోని ప్రముఖులు స్పందించాలని కోరారు. "వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించండి. మానవత్వం ప్రదర్శించాల్సిన సమయమిది" అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి కి విరాళాలు ఆన్ లైన్ బ్యాంకింగ్ ద్వారా గానీ, చెక్కులు, డీడీల రూపంలోగానీ లేదంటే యూపీఐ పేమెంట్ యాప్స్ నుంచి ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిగానీ పంపవచ్చు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ ఆర్ కింద విరాళాలు అందించే సంస్థలు కింద ఇచ్చిన రెండో క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు జరపవచ్చు.

## రామగుండం:పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

రామగుండం సెప్టెంబర్ 13, నిజం న్యూస్. రామగుండం: పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62.5 మెగావట్ల బి-థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొదలయ్యాయి.ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో.. గత నెల 31న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు.పాత ప్లాంటు స్థానంలో...1800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు,ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది.దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం,నీరు,బొగ్గు,రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు.ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు.మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్,పారా మెడికల్,ఫిజియోథెరపీ కాలేజ్,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు.తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు.ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## హైడ్రా లాగా మాడ్రా ను తక్షణమే మహబూబాబాద్ లో అమలు చేయాలి

- ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో మాట్లాడుతున్న లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.
- ముఖ్యమంత్రి రేవంత్ కి,స్థానిక ఎంఎల్ఏ మురళీ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భీమా నాయక్.
- మత్స్య కార్మికులకు, ముదిరాజులకు ఎల్ హెచ్ పిఎస్ అండగా ఉంటుంది.
- జిల్లా ఎస్పీ , కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దృష్టి పెట్టాలి మానుకోట ప్రజలకు న్యాయం చేయాలి.
- అధికార ,ప్రతిపక్ష, ప్రజాప్రతినిధులు కొందరు దళారులు రియల్టర్లు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ శిఖం భూములను ఆక్రమించుకున్నారు.
- జగన్నాయకుల చెరువులో ప్రజా ప్రతినిధుల అనుచరులు దళారులు,భూమిని ఆక్రమించి ప్లాట్లు చేశారు.
- అధికార పార్టీకి చెందిన ఒక లీడర్ 15 ఎకరాలు ఎఫ్ టి ఎల్ లో ప్లాట్లు చేసి నిరుపేదలకు, ఉద్యోగులకు అమ్మి కోట్లు దండుకున్నా డు.
- తన భూమి రోడ్డు కింద పోయిందని ఆయన భార్య పేరు పరిహారం కింద 16 లక్షలు, కొందరు బినామీల పేర 55 లక్షలు తీసుకున్నాడు.
- అధికార పక్ష నాయకుడు 1100 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని షెడ్డు వేశాడు.
- ఈ అధికార పక్ష నాయకుని పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ప్రభుత్వపరంగా తీసుకున్న ప్రభుత్వ భూమికి డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నీటివనరులైన చెరువులు, కుంటలు 11ఉన్నవి. వీటితో సుమారు 900 మత్స్యకారుల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. ఎక్కడైన చెరువులను, కుంటలను కాపాడే బాధ్యత రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారుల బాధ్యత ఉంటుంది. మహబూబాబాద్లో మాత్రం మత్స్యకారులేకాపాడుకుంటున్నారు. 2006 నుంచి కేసులకు తలొగ్గకుండా జైలు పాలై, కోర్టుల చుట్టూ తిరుగుతూ నిత్యం చెరువుల రక్షణ కోసం పోటారాలుచేస్తున్నారు.అయినా ఎఫ్టీఎల్, బఫర్జోన్లలో రాత్రికి రాత్రే మట్టిపోసి లేవల్ చేసిప్లాట్లుచేసివిక్రయిస్తున్నారుమరి కొందరు ఆక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఎఫ్టీఎల్, బఫర్జోన్లో విద్యాసంస్థలు, అక్రమ నిర్మాణాలు, కంపౌండ్వాళ్లు నిర్మించారు. హైలెవల్ మట్టిపోసి అక్రమాలకు పాల్పడుతున్నారు. అని భీమా నాయక్ అన్నారు.నిజాంచెరువు,జగన్నాయకులచెరువు,గుండ్ల కుంట, బందం చెరువు, కంబాలచెరువులలో, నాలాలో భూమిలో రాత్రికి రాత్రే అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి, చెరువులో మట్టి అక్రమంగా తరలిస్తున్నారు, ఈ విషయంలో ఫిర్యాదు చేస్తే అక్రమాలకు పాల్పడుతున్న రియల్టర్ల, భూకబ్జాదారుల నుంచి డబ్బులు తీసుకుని అవినీతి ఆక్రమాలకు పాల్పడుతున్నా ఈఈ (ఇరిగేషన్) సమ్మిరెడ్డిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.నిజాంచెరువులో అధికార పార్టీకి చెందిన ఓ లీడర్ 15ఎకరాలు ఎఫ్టీఎల్లో ప్లాట్లు చేసి, నిరుపేదలకు, ఉద్యోగులకు అమ్మి రూ.కోట్లు దండుకున్నారు. ఆయన పేరా 11వందల గజల ప్రభుత్వ భూమిని అక్రమించుకుని షెడ్ వేసాడు. ఎఫ్టీఎల్ ఉన్న రోడ్డు కింద భూమి పోయిందని ఆయన భార్యా పేర పరిహారం కింద రూ.16లక్షలు, మరి కొందరు బినామీలు రూ. 55లక్షలు తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి అవినీతికి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుని డబ్బులను రికవరి చేయాలి.నిజాం చెరువులో తొలగించిన రోడ్ పై ఒక్కపైసా ఖర్చు పెట్టకుండానే ఈఈ సమ్మిరెడ్డి రూ.5లక్షలు బిల్లు ఎత్తుకునేందుకు కుట్ర చేస్తున్నాడు. వెంటనే ఆయన పై విచారణ జరపాలి. హైకోర్టు అదేశాలతో తొలగించిన రోడ్ విషయంలో మట్టి అమ్ముకున్నట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపాలి.కొందరు దళారులు తమకు కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తూ. ప్రజలను, అధికారులనుమభ్యపెడుతున్నారు.నిజాం చెరువులో అక్రమంగా ఎఫ్టీఎల్లో నిర్మించిన రోడ్ తొలగించాలని 2006 నుంచే పోరాటాలు చేస్తున్నారు, ఈ రోడ్ విషయంలో మత్స్యకారులు కొందరు డబ్బుల కోసం బెదిరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఇది వాస్తవం అయితే బెదిరించిన వారి పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.నిజాం చెరువు మత్తడి పెంచారని ఆరోపణలు వస్తున్నాయి. వాటిపై విచారణ జరిపి పెంచిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి.బందం చెరువు,గుండ్ల కుంట, కంబాలచెరువు, జగన్నాయకులచెరువులలో ప్రజాప్రతినిధి అనుచరులు కొందరు దళారులు, రియల్టర్లు శిఖం భూమిని అక్రమించి ప్లాట్లు చేశారు. అంతేగాక అక్రమంగా రోడ్డు నిర్మాణం చేశారు. అధికార, ప్రతిపక్షా ప్రజాప్రతినిధులు, కొందరు దళారులు, రియల్టర్లు ఎఫ్టీఎల్, బఫర్జోన్, శిఖం భూములనుఅక్రమించుకున్నారు. నాలాల ఆక్రమణంగా మట్టిపోసి, నిర్మాణాలు చేపడుతున్నారు. కొత్తకొత్తగా కాలనీలు పేరాట చెరువులో ఇండ్లను నిర్మించారు.హైడ్రా తరహాలో మహబూబాబాద్లో చెరువులు, కుంటలు, నాలాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్రెడ్డి గారికి, సహకారించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ లకు మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్, తరపునమత్స్యకార్మికుల తరుపున కృతజ్ఞలు. ఎటువంటి అక్రమాలకు అవకాశాలు ఇవ్వకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమాణలపై కఠినంగా చర్యలు తీసుకోవాలి. లేకుంటే దశల వారీగా పోటారాలు చేస్తాము. అందుకు రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు ప్రతినిధులతో ఉద్యమాలు చేస్తాము అని అన్నారు.ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు సంగిని అశోక్, వి.దశరథ్,నాగరాజు,మల్లేశం,కాంతారావు,వేములకొండ లేశం,గురుమూర్తి,రామస్వామి,వీరన్న,సీహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా..పటిష్ట బందోబస్తు ఏర్పాటు: రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్

రామగుండం సెప్టెంబర్ 13, నిజ%శీ% న్యూస్. హెలిప్యాడ్, శంకుస్థాపన,మీటింగ్ ప్రాంతాల పరిశీలనరేపు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలోని నంది మేడారం వద్ద హెలిప్యాడ్,కాచపూర్, పెద్దపల్లి,రంగాపూర్, రాఘవపూర్, కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,తో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లను నంది మేడారం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్,ధర్మారం, కాచాపూర్,పెద్దపల్లి రంగాపూర్,రాఘవ పూర్ లలో పలు సబ్ స్టేషన్ ల భూమి పూజ,శంకుస్థాపన చేసే స్థలాలు,ధర్మారం లోని వ్యవసాయ మార్కెట్, పెద్దపల్లి జెండా చౌరస్తా లలో సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు.సభ ఏర్పాట్లు,వాహనాల పార్కింగ్,సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి, డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా,పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు, అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు.పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు,ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా,పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ,పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్,ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మాటేడు విద్యార్థులు

తొర్రూరు సెప్టెంబర్ 13(నిజం న్యూస్)రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మాటేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 14, 15 తేదీల్లో (శని, ఆదివారం) నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన బి. హారిక, జి. సుస్మితలు ఎంపికయ్యారు. తాజాగా హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ అందించిన పీడీ జి. సునీతను హెచ్ఎం కె. ప్రభాకర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని హెచ్ఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ప్రేమలత, సంజయ్ కుమార్, రాజు, శోభ, యాకాంబ్రం తదితరులు ఉన్నారు.

## మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ, బలరాం నాయక్ ఆకస్మిక తనిఖీలు

- అనారోగ్యంతో బాధపడుతున్న భాధితులను పరామర్శించిన ఎంపీ.
- భాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ ఆదేశం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రినీ ఎంపీ పోరిక బలరాం నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేసముద్రం మండల ఇంటికన్నె గ్రామానికి చెందిన తాడబోయిన విజయ్ అకాల వర్షాలతో ఇంట్లో కి నీరు వచ్చి తీవ్ర నష్టం కలగడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకోగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించిన ఎంపీ. బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులను, స్థానికులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో సమావేశమైన ఎంపీ బలరాం నాయక్ రోగులకు అందిస్తున్న వైద్య సౌఖర్యాలను ఆరా తీశారు.రోగుల పట్ల భాధ్యతతో వైద్యులు, సిబ్బంది మెలగాలని తెలిపారు. అదే విధంగా అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల్లో ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెడెంట్ డాక్టర్ శ్రీనివాస్,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్వెంకటే లాకావత్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,టిపిసిసి మెంబర్ గూగులోత్సనాయక్,గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులుహెచ్.వెంకటేశ్వర్లు,కదిరే సురేందర్,వెంకట్ నాయక్,వంశినాయక్,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మానుకోట ఎంపీ బలరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( నిజ%శీ% న్యూస్) మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్ మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య సతీమణి సూర్నపు సావిత్రి ఇటీవలే మృతి చెందగా విషయం తెల్సుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,మనోధైర్యాన్ని కల్పించారు.వారితో పాటు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుకత్తిస్వామి,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరవెల్లి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్రునాయక్,హెచ్ వెంకటేశ్వర్లు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులుమేకలవీరన్న,బండారుదయాకర్,సురేందర్,జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు,ప్రసాద్ నాయక్,వెంకట్నాయక్,యాకూబ్ పాషా,గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్,రాంశెట్టివీరెందర్,విజయ,వంశినాయక్,తుళ్ళపల్లి,హుస్సేన్,బాణోత్వెంకన్ననాయక్,భరత్,రాందాస్,శివ కృష్ణ తదితరులు ఉన్నారు.

## వరదలతో అధిక నష్టం ముదిరాజ్ ల కె. మత్స్యకారులజిల్లా కార్యవర్గ సమావేశంలో గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధికంగా నష్టపోయింది ముదిరాజ్ మత్స్యకారులని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాసు ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజులు అన్నారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం అధ్యక్షులు జిల్లా సహదేవ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గొడుగు శ్రీనివాసులు ముదిరాజ్ నీలం దుర్గేష్ ముదిరాజులు మాట్లాడుతూ ముదిరాజులు భారీగా నష్టం పైన గుర్తించకపోవడం విచారకరమని అన్నారు. భారీగా కురిసిన వర్షాలకు నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మంగళవారం .ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో ముదిరాజ్ మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లాలో ఉన్న ముదిరాజ్ మత్స్యకార్మికుల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నందున ఆదుకోవాలని, జిల్లాలో 196 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో 13 వేల మంది సభ్యులు కొనసాగుతూ జిల్లాలోని చెరువులపై ఆధారపడి 1 లక్ష 25 వేల ముదిరాజ్ కుటుంబాలు జీవిస్తున్నారని తెలిపారు. ఎడతెరిపి లేని భారీ, అతి భారీ వర్షాల వలస 50 కోట్ల నష్టంముదిరాజ్మత్స్యకార్మికులకు జరిగిందిని, జిల్లాలోని 28 మత్స్యశాఖ పరిధిలో ఉన్న చెరువులు తెగి ముదిరాజ్ లు భారీగా నష్టపోయారని, వివిధ ప్రాంతం నుండి చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులలో 20 కోట్ల చేప పిల్లలను 25 కోట్ల

విలువైన కొనుగోలు వాటినివదలడంజరిగిందన్నారు. 2 సంవత్సరాలుగా చేపలను పట్టనందున జిల్లాలో సుమారు 15 వందల టన్నుల చేపలు వర్షాలతో కిందికి వెళ్ళటం జరిగిందని, దీంతో 15 కోట్ల నష్టం మత్స్యకార్మికులకు వాటిల్లిందని, చెరువుల వద్ద చేప పిల్లలు కిందికి అలుగుల ద్వారా వెళ్ళకుండా అడ్డుగా వేసే వలలు 5 కోట్ల విలువైనవి కొట్టుకుపోవడం జరిగిందని వివరించారు. చెరువులలో చేపలను దొంగల బారి నుండి కాపాడుటకు రాత్రిపూట ఉపయోగించుకొనే బోట్లు 294 వరదలలో కొట్టుకు పోవడం జరిగిందని, వీటి నష్టం 2 కోట్లు ఉంటుందని, చేపలను వేటాడేందుకు ఉపయోగించుకొనే తెప్పలు 300 కొట్టుకుపోగా 3 కోట్ల రూపాయల నష్టం జరిగిందని,గత ఆగస్టు నెలలో కూడా భారీ వర్షాలతో 30 కోట్ల వరకు నష్టం జరిగిందని, దానిని నుంచి కోలుకోక ముందే ఈ భారీ వర్షాలకు ఈ సంవత్సరం 36 కోట్ల 96 లక్షల నష్టం జరిగిందన్నారు.మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంకు ముందు ఇటీవల మరణించిన మహబూబాద్ మధ్యపారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు తోట ముతిలింగంకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కాటా భాస్కర్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది సైదులు ముదిరాజ్, రొయ్యల నాగేశ్వరరావు ముదిరాజ్, జిల్లా మ%o%త్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల జనుంజయ ముదిరాజ్, నియోజకవర్గం ఇంచార్జ్ గుండా వెంకన్న ముదిరాజ్, జిల్లా సంస్కృతి విభాగం కన్వీనర్ పిడుగు వెంకన్న ముదిరాజ్, మారబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్,నరసింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్ మండలాల అధ్యక్షులు మంద వెంకన్న ముదిరాజ్, సాదు రాములు, కొండా వెంకన్న ముదిరాజ్, లింగాల పిచ్చయ్య ముదిరాజ్, ఉపేందర్ ముదిరాజ్, సిరోలు వెంకన్న ముదిరాజ్ పులుగుజ్జు మహేష్ ముదిరాజ్, పులుగుజ్జ వెంకన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ దాట్లలో ఘనంగా హిందీ భాష దినోత్సవం

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జెడ్ పి హెచ్ ఎస్ దాట్లలో ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన, హిందీ ఉపాధ్యాయులు సి హెచ్ ప్రేమ్ కుమార్ సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయ భాష అని, రాజ భాష అని, హిందీ భాష వస్తే మన దేశంలో ఎక్కడికైనా వెళ్లొచ్చని,హిందీ దేవనాగరి లిపి నుండి తీసుకోబడిందని,జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిందని, భారత రాజ్యాంగంలో సెప్టెంబర్ 14,1949 లో ఆమోదించడం జరిగిందని,1953 లో మెదటి హిందీ భాష దినోత్సవం జరుపుకుంటున్నామని,ఎంతో మంది హిందీ కవులు ఈ భాషను దేశ వ్యాప్తంగా ప్రచారం చేయడంలో కృషి చేశారని, మనం కూడా ఈ భాష అభివృద్ధి చేయడంలో కృషి చేద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. విజయ్ కుమార్, జి. స్వప్న, కె. రమేష్, కె.రామయ్య, వి.మాధవి, బి.రిషిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### - మాదన్నపేటలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించిన ఎం సిపిఐ ( యు )నేతలు
### - కొవ్వొత్తులతో సాయుధ పోరాట అమరులకు నివాళులు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13(నిజం న్యూస్ )ఈనెల 10 నుండి 17 వరకు జరుగుతున్న ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో గురువారం రోజున భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం సిపిఐ ( యు )వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దార పు రమేష్ గారు మాట్లాడుతూ ఆనాడు భూమి ,భుక్తి ,విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని , ఆ పోరాటానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దెనన్నారు.నెహ్రూ ,పటేల్ సైన్యాలను ఎదిరించి ,తెలంగాణ విముక్తి కోసం వేలాదిమంది అమరులు కావడం జరిగిందన్నారు .ఆ పోరాట చరిత్రను కొంతమంది దోపిడి పాలక పార్టీలకు చెందిన వాళ్లు , పక్కదారి పట్టించే విధంగా వక్రీకరిస్తున్నారని విమర్శించారు .వీరి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు .ఎప్పటికైనా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనన్నారు .ఆనాడు చేసిన పోరాటాల ఫలితంగా , నేడు తెలంగాణ సమాజం అంతా కూడా స్వేచ్ఛ స్వాతంత్రాలతో జీవిస్తున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్ , భీమిరెడ్డి నరసింహారెడ్డి , మల్లు స్వరాజ్యం ,మద్దికాయల లక్ష్మక్క , ఆరుట్ల కమలాదేవి , బండి యాదగిరి ఇలాంటి నేతలు ఎంతోమంది ఆనాడు భూమి కోసం పోరాడారని ,నేటికీ కూడా భూమి సమస్య ప్రధానంగా ఉందన్నారు .వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న దోపిడి పాలకవర్గాలు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు .కేవలం వారి అధికార స్వలాభం కోసం మాత్రమే అమలుకు , ఆచరణకు నోచుకోని హామీలు గుప్పిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో , భవిష్యత్తులో దోపిడి పాలక వర్గాలను మట్టి కరిపించేందుకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ ( యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ వంగాళా రాగసుధ , ఎంసీపీ ఐ ( యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య ,

గాదగోని బాబు ,దానం రాజయ్య , గుర్రం రవి కొప్పుల సమ్మక్క ,కొత్తపెల్లి ఐలయ్య , వక్కల రాజమౌళి , దండు సమ్మయ్య ,ఆకుల రాజేందర్ ,కేశెట్టి అనసూర్య వైనాల పద్మ , కొత్తకొండ లావణ్య , అనుమాల రమ కేశెట్టి సూరయ్య ,కందికొండ సాంబయ్య ,తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా సంయుక్త కుంకుమ పూజ కార్యక్రమం

తొర్రూర్ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా శుక్రవారం ఉదయం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బి. ఆర్. ఎస్ యువజన నాయకులు చాకిలేల మని రాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంకుమ పూజ తో పాటు ప్రతిరోజు నిత్య అన్నదానం మరియు హోమం ప్రతిరోజు లలిత శాస్త్ర నామ పారాయణం, గరక పూజ గోపూజ శాకాంబరి ఇలా ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కిన్నెర సతీష్ , తూర్పాటి జీవన్ , మరోజు నరేష్ , ముత్తినేని మని కుమార్ , దాస సాయితేజ , కిన్నెర శ్రీనివాస్ , కేతిరెడ్డి ఉపేందర్ రెడ్డి , నాళ్ల పూర్ణ చందర్ , సిరికొండ గణేష్ , మడ్తా ఉమేష్ తదితరులు పలుకొన్నారు.

## ప్రతి విద్యార్థికి, పంటల పై అవగహాన ఉండాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల.

బయ్యారం:సెప్టెంబర్. 13.(నిజం చెపుతాం) బయ్యారం మండలంలో నూతనంగా ఏర్పడ్డ ఈఎంఆర్ఎస్ స్కూల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ,కెవికె సైంటిస్ట్ క్రాంతి కుమార్ , మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ ,ఈఎంఆర్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ ఆధ్వర్యంలో ఏడవ తరగతి విద్యార్థి విద్యార్థులకు శుక్రవారం మొక్కలకు కావలసిన పోషకాలు ఇతర అంశాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష గురించి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు చైతన్య పరచడం జరిగినది. విద్యార్థులందరూ రైతు బిడ్డలే కాబట్టి విద్యార్థులకు ఈ విషయం మీద చైతన్యపరిస్తే వారు తమకు తాము ఇంట్లో తమ తల్లిదండ్రులకు అవగాహన చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కెవికె మల్యాల సైంటిస్ట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో జిగ్జాగ్ పద్ధతిలో ఆఫ్ కిలో మట్టి వచ్చేవరకు మట్టి నమూనాలు సేకరించి మల్యాల ల్యాబ్ కు పంపించాలని చెప్పడం జరిగినది .మట్టి పరీక్ష చేయించుకోవడం వలన మట్టిలో ఎంత శాతం లో పోషకాలు,లభ్యమవుతున్నాయి .ఎంత మోతాదులో ఎరువులు వేయాలో ఎరువుల సూచిక ఉంటది .కాబట్టి దీని ద్వారా కూడా ఖర్చులు తగ్గించవచ్చు,అని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు

తొర్రూరు సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ ఎస్ ఈ ఆర్. సుధీర్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.చేపట్టిన పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మాటేడు, హరిపిరాల చెరువుల కరకట్టల తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ....చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు బలహీనంగా మారితే వాటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామని తెలిపారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట, హరిపిరాల, మాటేడు గ్రామాల్లోని చెరువుల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు.చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయని, చెరువులు మత్తడి దూకుతూనే ఉన్నా.. ఎక్కడా కరకట్టకు ఇబ్బంది కలుగలేదన్నారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వ్యవసాయం చేసుకుంటూ దండిగా వరి ధాన్యాన్ని పండిస్తున్నారన్నారు.మండలంలోని చెరువు కరకట్టల బలోపేతం కోసం శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఈ ఈ ఆర్ రమేష్ బాబు, డీ ఈ సునీల్ కుమార్, ఏ ఈ శ్రీనివాస రావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, లక్కర్ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట వెళ్లే రోడ్డు పనులు పరిశీలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,13: మహబూబాబాద్ రహదారిలో గల కురవి మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు రోడ్డును కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది.ఇటీవల భారీగా కురిసిన వర్షానికి వరద నీరు ఎక్కువ రావడంతో పెద్ద చెరువు కట్ట కు వెళ్లే రహదారి తెగిపోవడంతో ఆ పనులను డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశానుసారము జరుగుచున్న ఈ పనులను కురవి గ్రామ అధ్యక్షులు ఎన్.రాజేందర్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధికారులతో పనిని పరిశీలించారు.గణేష్ నిమజ్జనం మరియు బతుకమ్మ పండుగలను పురస్కరించుకొని ఈ రోడ్డును ఎమ్మెల్యే యుద్ధ ప్రతిపాదిక పనులు చేయమని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించగా పెద్ద చెరువు కి వెళ్లే కట్ట రోడ్డును అతి త్వరగా పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి పనులను వీక్షించి అధికారులతో కట్ట మరమ్మతులను పూర్తి చేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కామిండ్ల ఆనందం,ఎస్సీ సెల్ అధ్యక్షులు కామిండ్ల వీరన్న,మిర్యాల లక్ష్మయ్య,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుల అభ్యర్థి డాక్టర్ దడిగల శరత్,బీసీ యువజన నాయకులు గడీల వినోద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగంటి వీరన్న,బానోతు లక్ష్మణ్ నాయక్,రేషబోయిన రాజు,కంచం నాగరాజు,తరాల వీరన్న,కొత్త యాకరాజు,అనీలు,బుక్క రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)హైదరాబాద్ శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ నేపథ్యంలో ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ ని మరియు బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ బుర్ర సూర్య గౌడ్ లను ముందస్తు అరెస్ట్ చేసి ఇల్లంతకుంట పోలీసులు పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ గురువారం రోజున హైదరాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి మీద జరిగిన దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారు .ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల గొంతును నొక్కుతున్నాయి అని,కౌశిక్ రెడ్డి గారిని హౌస్ అరెస్ట్ చేసి గాంధీ గారు కౌశిక్ రెడ్డి గారి ఇంటి మీదకు వెళ్లి దాడి చేయడం అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వమే దగ్గరుండి చేపించిందని ఆరోపించారు. మాది ప్రజా పాలనా అని చెప్పుకునే ప్రభుత్వం ఇప్పటికి అయినా రైతు రుణ మాఫీ చేయాలనీ, రైతు బంధు వేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క గ్యారంటీ కూడా పూర్తి చేయలేదని,ఇప్పటికి అయినా ప్రభుత్వం ప్రతి పక్షాల గొంతు నొక్కడం మాని పాలన పై దృష్టి పెట్టాలని కోరారు.

## గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13(నిజం న్యూస్ ) గణేష్నవరాత్రి ఉత్స వాలు పురస్కరించుకుని చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామం లోని పలు వినా యక మండపాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు గ్రామం లో ఉన్న కీసరి శివ కేసరి సాంబరాజు అన్నబోయిన నాగరాజు సిద్ధన రాజు కోరే కోటి కోరే రవి జూల కుమారస్వామి వేములపల్లి రాజకుమార్ దొంగల కట్టయ్య ముదురు సురేందర్ మిరాల రమేష్ బాబు అశ్విత్ రిత్విక్ తదితరులు గణేష్మండపాల వద్ద అన్న దాన కార్యక్రమాలను నిర్వ హించారు.

## కడివెండి కి బైక్ ర్యాలీ

తొర్రూర్ సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్తూపం వద్ద నివాళులర్పించటానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ నుండి కడివేండి కి బైక్ ర్యాలీని తొర్రూర్ బస్సు స్టాండ్ వద్ద ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీని ప్రారంభిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ సంగ్ పరివారి, హిందుత్వ శక్తులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చిత్రీకరిస్తూ చరిత్రను తిరిగి రాసే కుట్రలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజలకు వాస్తవాలను ప్రచారం చేయాలని అన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణలోని వాడవాడలా విస్తృత ప్రచారాన్ని సాగించటానికి సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్తూపం వద్ద నివాళులర్పించి కామారెడ్డిగూడెంలోని షేక్ బందగి స్థూపం వరకు బైక్ ర్యాలీని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకన్నపల్లి వెంకటేశ్వర్లు, పాయం చంద్రన్న గద్దం సదానందం తదితరులు పాల్గొననున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలు పంచుకున్నారని అలాంటి భూములు దొరలకు అప్పజెప్పిన సెప్టెంబర్ 17 విద్రోహ దినమేనని అన్నారు. అసమాన త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోయిన రోజును విముక్తి దినంగా ఎలా జరుపుతారని రవి ప్రశ్నించారు. పాలకవర్గ పార్టీలు ముఖ్యంగా బిజెపి, కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలు పేదలను కడుపేదలుగా ధనికులను మరింత ధనికులుగా చేయు కుట్రాలను పన్నుతాయని అన్నారు.అందులో భాగంగా నైజాం చక్రవర్తికి రాజ్ ప్రముఖ బిరుదునిచ్చి,రాజాభరణాలు ఇచ్చి సన్మానించారని అన్నారు. దేశంలో పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలను ఎదుర్కోటానికి విముక్తి మార్గమే పరిష్కారం అందుకు వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన బాధ్యత నేటి యువత తీసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 17 విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ప్రజలను చైతన్యవంతం చేయటానికి విస్తృత ప్రచారాన్ని చేయనున్నామని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు ములుకురి జగ్గన్న,తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న,జిల్లానాయకులు బిళ్లకంటి సూర్యం తో పాటు డివిజన్ నాయకులు కే రాజేశ్వర్ రెడ్డి ఉమ్మ గాని సత్యం సిగ్గేమ్ యాకయ్య ఈర్ల వెంకన్న చింతా నవీన్ రమేష్ దేవేందర్ సంతోష్ వెంకన్నలితదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తూ సంకెళ్లతో నిరసన

సిరిసిల్ల, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం) బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం రోజున భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో చేతికి సంకెళ్ళతో నిరసన వ్యక్తం చేశారు. పట్టపగలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి ని గృహనిర్బంధం లో ఉంచి పోలీసుల సహాయంతో అరికెపూడి గాంధీ తన గుండాలతో రెచ్చిపోయి దాడులు పాల్పడటం రాష్ట్రంలో ఫ్యాక్షనిజం రౌడీయిజానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డాగా మారుస్తుందని ఆరోపించారు.ఈ దాడి కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించాడని ఆయన మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు పార్టీ ఫిరయింపులు చేసిన ఎమ్మెల్యేల పైన న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డి పైన ఈ ప్రభుత్వం టార్గెట్ చేసి కావాలని తనపైన అక్రమ కేసులు బనాయించి హత్యాయత్నం చేసి బెదిరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఇలాంటి బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ భయపడదు అన్నారు.దాడి చేసిన వారిపైన కేసులు పెట్టి అరెస్టు చేయాలని కౌశిక్ రెడ్డికి ఏదైనా జరుగుతే ఈ రాష్ట్ర ప్రభుత్వం దే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్నా కౌశిక్ రెడ్డిని నిర్బంధంలో వుంచిన పోలీసులు అరికెపూడి గాంధీ కౌశిక్ రెడ్డి ఇంటికి రావడానికి ఎలా అనుమతించారని వందల మంది కాంగ్రెస్ గుండాలు కోడిగుడ్లు రాళ్లతో దాడి చేసిన పట్టించుకోని ప్రభుత్వం ఇలా అక్రమ కేసులు దాడులతో బెదిరించడం ఇదేనా ఇందిరమ్మ పాలన,ఇదేనా ప్రజా పాలన అని ఒక ఎమ్మెల్యేకి రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ఇలాంటి అరాచకాలు సరైనది కాదని రానున్న రోజుల్లో దాడికి ఎదురుదాడికి కూడా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇకనైనా కాంగ్రెస్ వ్యవహార శైలి మార్చుకోవాలని లేకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదురు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.దాడి చేసినందుకు వెంటనే కౌశిక్ రెడ్డికి బి.ఆర్.ఎస్ నాయకులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మిమ్మల్ని అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కొడం వెంకటేష్,వావిలాల సాయి,శ్రీనివాస్, పొతర్ల వంశీ, కోడి రోహిత్,సాయి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా విద్యాశాఖను బ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఫుల్ చంద్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (నిజం న్యూస్)మహబూబాబాద్ డీఈవో కార్యాలయంలో శుక్రవారం రాజేశ్వర్ ను కలిసి ఎంఈఓ ఫుల్ చంద్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ, ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న ఫుల్ చంద్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, జిల్లాలో విద్యాశాఖను బ్రష్టు పట్టిస్తూ, గిరిజన సంఘాల నాయకులు తప్పుదోవ పట్టిస్తున్న ఒక గిరిజన మహిళను అన్యాయానికి గురి చేస్తున్న ఎంఈఓ ఫుల్ చందు పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కురివి మండలం టేకుల తండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు వీరభద్రం. ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ ఎం. ఎంపీపీ ఎస్ పెద్ద కృష్ణాపురం, గార్ల మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుడికి గత 30 సంవత్సరాల క్రితం రేపుల తండా కు చెందిన గుగులోతు సుగుణ అనే మహిళతో వివాహం జరిగింది. వారిద్దరికీ ఇద్దరు సంతానం కలిగింది. అనంతరం ఇద్దరి మనస్పర్ధలవల్ల ఒకరికొకరు దూరంగా ఉంటూ సుగుణ ఒంటరిగా ఉంటూ తనతో పాటు తన కుమారునితో కలిసి జీవనం కొనసాగుతున్న తరుణంలో గుగులోతు వీరభద్రం తన మొదటి భార్య అయిన సుగుణకు విడాకులు ఇవ్వకుండానే చట్టానికి విరుద్ధంగా గుగులోతు సరోజ అనే మహిళను రెండవ పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం మేఘన మరియు రాజేశ్వరి వీరి ముగ్గురి పేర్లను తన హెల్త్ కార్డులో వీరభద్రం నమోదు చేయించుకున్నాడు. ఇట్టి విషయంపై గత 20 సంవత్సరాల పోరాటం చేస్తున్న కూడా వీరభద్రం తన డబ్బు బలంతో, రాజకీయ బలంతో వ్యవస్థను, అధికారులను తప్పుదుదోవ పట్టించుకుంటూ వచ్చాడు. ఈ విషయంపై గుగులోతు సుగుణ లంబాడి సంఘాల నాయకులను కలిసి తనకు న్యాయం చేయాలని విన్నవించుకోగా కుల సంఘాల నాయకులు అప్పటి డీఈఓ ను కలిసి సుగుణతో వినతి పత్రం అందజేసిన అనంతరం సంబంధిత ఎంఈఓ కు పూర్తిస్థాయిలో విచారణ చేయమని మేము రూపంలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ నిర్లక్ష్యంగా వహిస్తూ ఒక నెల తర్వాత టేకుల తండా నల్లెల గ్రామం కు వెళ్లి తండ ప్రజల సమక్షంలో ప్రజా దర్బార్ రూపంలో విచారణ చేసిన అనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ మరల ఉపాధ్యాయుడు అయిన వీరభద్రం వద్ద వెళ్లి అతనితో లోపాయికారంగా మాట్లాడుకుని, లంచాలకు కక్కుర్తి పడి టేకుల తండాలో ప్రజల సమక్షంలో జరిగిన విచారణను వదిలేసి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుడు వీరభద్రం ఇచ్చిన వాంగ్మూలం మాత్రమే రిపోర్టులో అసంపూర్తిగా డీఈవో కు ఇవ్వడం జరిగింది.ఈ విషయంలో గుగులోతు సుగుణ కుల సంఘాల నాయకులైన మేము అభ్యంతరం తెలియజేయగా మరల తేదీ 24 -8 -2024 న ఆర్ సి నెంబర్ 2065/ ఎ3/2024 అనే రెండవసారి మేమో రూపంలో మరల సమగ్రమైన విచారణ చేయమని డి ఈ ఓ కోరగా ఈ విషయంలో జాప్యం అవుతున్నందున మరల ఈరోజు డీఈఓ ను వివరణ అడగగా సంబంధించిన రిపోర్టు ఇంకా రాలేదని తెలిపారు. ఈ విషయంలో ఎంఈఓ ఫుల్ చందు ను ఫోన్ చేసి అడగగా అట్టి రెండవ మెమో నాకు అందలేదని తప్పు దోవ పట్టిస్తున్నాడు. ఈ విషయంలో డీఈఓ ఆఫీస్ లో అవుట్ వార్డులో పరిశీలించగా 24 -8 -2024 తేదీన ఎంఈఓ కు ముట్టినట్లు తేలింది. ఈ విధంగా కుల సంఘాల నాయకులను మరియు ఒక గిరిజన మహిళను తప్పుదోవ పట్టిస్తూ, లంచాలకు ఆశపడి తప్పుడు రిపోర్టులను అందిస్తూ జిల్లా విద్యాశాఖ వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఫుల్ చందు పై వెంటనే చర్యలు తీసుకొని గిరిజన మహిళ అయినా గుగులోతు సుగుణ కు సమగ్రమైన విచారణ రిపోర్టు ఇప్పించి న్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ నుండి డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో భవిష్యత్తులో ఎంఈఓ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్, మంగీలాల్ నాయక్, బాధిత మహిళ గుగులోతు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లుకు సిద్ధంగా ఉండాలి

**- సెప్టెంబర్ 17,న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు.**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,( నిజం న్యూస్)జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జనం, ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు, తొర్రూరులో పెద్ద చెరువు, మరిపడలో మాకుల చెరువు, డోర్నకల్ బతుకమ్మ చెరువు, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సూచించిన చెరువులలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, సౌకర్యం, గజఈతగాళ్లను, లైఫ్ జాకెట్ లను, సిద్ధం చేసుకోవాలన్నారు.గణేష్ మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర విషయాలపై స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ రెవెన్యూ మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఊరేగింపు జరిగే దారులను ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని చెరువుల వద్ద భారీ కేడ్స్, నిర్మించాలని, ట్రాఫిక్ రూట్ మ్యాపు ప్రకారం నిమజ్జనం నిర్వహించాలని సూచించారు, మండపాల వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.నిమజ్జనంపై ప్రత్యేక బృందాలను షిఫ్టులవారీగా నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించబడిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వాగులలో నిమజ్జనం చేయకూడదని సూచించారు.సెప్టెంబర్ 17,ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉండాలన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం ముఖ్య అతిథి చేత జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని,అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగరవేయాలని, ఆరోజు సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించాలని, వేడుకలకు వచ్చే అతిధులు,మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, ఎన్పీడీసీఎల్, జడ్పీ సీఈఓ నర్మదా, ఈఈ ఆర్ అండ్ బి, ఐ బి, భీమ్లా నాయక్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ ఫైర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

వేములవాడ, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షుడు సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని అన్నారు.ఎస్.ఎఫ్.ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆయన మరణం పట్ల సంతాపాన్ని ప్రకటించించారు.1974లో ఎస్ ఎఫ్ ఐ లో చేరిన సీతారాం ఏచూరి జె.ఎన్.యు లో చేరి యూనివర్శిటీ సమస్యలపై పోరాడారని,ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977-78 వరుసగా మూడు సార్లు జె.ఎన్.యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్.ఎఫ్.ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బహుట ఎగురవేసిందని తెలిపారు.విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు.దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు.ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయన ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ తెలంగాణ తల్లి చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్ , కడారి శివ నాయకులు కార్తీక్, సాయి కుమార్, సాయి అనురాజ్ పాల్గొన్నారు

# నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**- భక్తి శ్రద్ధలతో వేడుకలు చేపట్టాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సిరిసిల్లలో పరిశీలన**

సిరిసిల్ల, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 17వ తేదీన జరిగే వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో నిమజ్జనోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు సిరిసిల్ల మానేరు తీరంలో చేస్తుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, వేడుకలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని విప్ సూచించారు.

### మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు...

సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి ఈ నెల 17 వ తేదీ నుండి నుంచి 18వ తేదీ వరకు వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలో బారికేడ్లు, టెంట్లు, నీటి వసతి, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రేన్లుకు కలిపి మొత్తం 62 మందిని, 10 మంది ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ కేంద్రం, ప్రతి దానికి సంబంధించి సిబ్బందిని షిఫ్ట్ ల వారీగా నియమించారు. వారి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారి నియమించారు.అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముస్టిపల్లి, చిన్న, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్లో అధికారులను నియమించారు.

### జిల్లాలో 2200 విగ్రహాలు...

జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకలు విజయవంతంగా ముగిసేలా సహకరించాలని కోరారు.ఇక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసిల్దార్ ఎండీ షరీఫ్ మొహియొద్దీన్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి, దేశానికి తీరని లోటు

**- ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల**

సిరిసిల్ల, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని అమలాల్ శుక్ల కార్మిక భవనం వద్ద అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి సంతాపం తెలియజేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జవ్వాజి విమల మాట్లాడుతూ ఏచూరి గారు తన విద్యార్థి దశ నుండి వామపక్ష భావాజాలతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం లో పనిచేసే జాతీయ అధ్యక్షుడిగా జేఎన్యు అధ్యక్షుడిగా మూడుసార్లు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు దేశానికి అందించారని కొనియాడారు. నీతికి నిజాయితీకి మరో పేరుగా సమసమాజ స్థాపన కొరకు తను నమ్ముకున్నమార్క్సిస్ట్ సిద్ధాంతం కొరకు జీవిత కాలం కట్టుబడి పని చేసిన మహోన్నతమైన వ్యక్తి అని,బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక రాజ్య స్థాపన కొరకు అనేక పోరాటాలు నిర్మించారని అన్నారు.పార్లమెంటులో ప్రజా సమస్యలను అనేకం ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారని గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించవలసిన అవసరం ఉందని ఆయన మహిళల హక్కుల కోసం అనేక పోరాటాన్ని నిర్వహించారని ఆయన ఆశయాల సాధన కోసం రాబోయే కాలంలో పనిచేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సురాం పద్మ,కొండ సుజాత,మహిళలు పాల్గొన్నారు

# పనిచేసే చోట వేధిస్తే సమాచారం ఇవ్వాలి. షి టీమ్ ఇన్చార్జి ఎస్ఐ సునీత

## - ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు అవగాహన సదస్సు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 ( నిజం న్యూస్)పనిచేస్తున్న చోట మహిళల ఉద్యోగులపై ఎవరైనా వేధింపులకు గురిచేసిన, సోషల్ మీడియా ద్వారా వేధించిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ సునీత తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం మెడికల్ స్టాఫ్, మహిళ డాక్టర్లకు, నర్సులకు, ఆఫీస్ మహిళ ఉద్యోగస్తులకు షీ టీం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సునీత మాట్లాడుతూ మహిళ ఉద్యోగస్తుల పై ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, శారీరకంగా మానసికంగా హింసించిన, వేధింపులకు గురిచేసిన, వాట్సప్, ఫేస్బుక్ ట్విట్టర్ ద్వారా సోషల్ మీడియాలో ఫోటోలను పంపూత అని వేధించిన, ఉద్యోగరీత్యా ఇంటి నుండి ఆఫీసుకు వచ్చి, పోయే సమయంలో ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన అట్టి వ్యక్తుల సమాచారం షి టీమ్ పోలీసులు నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రస్తుతం సైబర్ నేరాలు విరివిగా పెరుగుతున్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని,ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, డయల్100 కిసమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య, ఆసుపత్రి మహిళ ఉద్యోగస్తులు, తది తరులు పాల్గొన్నారు.

# మీ పాలన మీద నమ్మకం ఉంటె రాజీనామా చేపించండి

## - అభివృద్ధి కోసం తెల్లం పార్టీ మారితే తెచ్చిన అభివృద్ధి నిధులు ఏమిటో చెప్పాలి

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం:కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ గూ%శ%డాలు చేసిన దాడిని తీవ్రంగా కండిస్తున్నానుఇది అప్రజాస్వామ్యం ఇది పిరికిపందల చర్య దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి కాలేదని దేవుని కండువా అని మాట్లాడటం ఇంతకన్నా దుర్మార్గం ఏమన్నా ఉందా సిగ్గుచేటు అని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారుమొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఇంటిపైన దాడి ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వస్తే కారు పైన దాడి చేసిన కాంగ్రెస్ గుండాల పైన ఎందుకు చట్టప్రకారం చర్య తీసుకోలేదు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిపథకం ప్రకారం బి.ఆర్.ఎస్ నాయకులపై దాడిచేసుడు సిగ్గుమాలిన పని దీనికి కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలిదాడులు మాకు చేతకాక కాదు మానాయకుడు ఆదేశిస్తే అగ్నిగుండమే ఈ సిగ్గుమాలిన పనులవలన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందిఅల్లర్లు జరుగుతే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్లీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుంది శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకు ఇది రాష్ట్ర భవిష్ త్ కు మంచిది కాదుఈ కాంగ్రెస్ గుండాల దాడులన్ని సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుచున్నాయి సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి రాష్ట్ర భవిష్త్ కాంగ్రెస్ నాయకుల చేతిలో మళ్లోసారి బలపుతుంటే చూస్తూ ఊరుకోం తగిన గుణపాఠం ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాము సీఎం దమ్ముంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే లను రాజీనామా చేపించి మళ్లి గెలవండి చూద్దాం అధికారం ఎవరికీ సొత్తుకాదు భవిష్త్ బి.ఆర్.ఎస్. పార్టీ దే దమ్ముంటే రాజీనామా చేపియ్యండి తేల్చుకుందామీ తాటాకు చప్పుళ్లకు బి.ఆర్.ఎస్ బయపడదు ప్రజాక్షేత్రంలో దేన్నైనా ఎదుర్కొనుటకు సిద్దంగా ఉన్నామని అన్నారుఅభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగాతెలియపచాలని.అన్నారుఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్. మనే రామకృష్ణ. గోడవర్తి నర్సింహమూర్తి.సాగి శ్రీనివాసరాజు.ఆకోజు సునీల్ కుమార్. ఉడత రమేష్.దానియేలు ప్రదీప్.యువరాజు. ఐనాల రామకృష్ణ. ప్రకాష్. అనిల్ నాగరాజు. రాణి. ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

భద్రాచలం సెప్టెంబర్ 13 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికికొత్తగూడెంబార్అసోసియేషన్ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, న్యాయవాదులు జె.శివరాం ప్రసాద్, గడిదేసి కాంతయ్య, రమేష్ కుమార్ మక్కడ్, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు, వి.వి.సుధాకర్ రావు,వి.పురుషుత్తం రావు,ఆర్.విజయ్ కుమార్,జీ. వి.కె. మనోహర్, ఏ.రాం ప్రసాద రావు , జె. గోపి కృష్ణ, దుంద్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మి, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె.మురళిధర్, కె. శ్రీధర్, డి.రాజేందర్,నన్నెబోయిన రాంబాబు,మురళికృష్ణ,శేషావతారం,బి. మంగిలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పథకం సాధించిన వంశీ

## - జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎంపీ పోరిక బలరాం నాయక్

భద్రాచలం సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది.వచ్చే నెల నాలుగవ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవ్వడం జరిగింది.ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన మోడెం వంశీని, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అభినందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొందరలోనే మోడెం వంశీ ని కల్పించి, అతనిని ఆర్థికంగా ఆదుకునే విధంగా తన వంతు సహకారం అందిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ విక్టర్) ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళపై అతి కిరాతకంగా అత్యాచారం

## - చేసి హత్యాయత్నం చేసిన వ్యక్తిని ఉరి తీయాలి -

## ఆదివాసిసంఘాలఐక్యవేదిక(జేఏసీ) భద్రాచలం మరియు ప్రజా సంఘాల డిమాండ్

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ లో ఆదివాసి మహిళ తన సోదరునికి రాఖీ కట్టడం కోసం ఆటో ఎక్కి ప్రయాణిస్తున్న సందర్భంలో ఆటో డ్రైవర్ షేక్ మక్దూమ్ అనే ముస్లిం వ్యక్తి నిర్మానుషంగా ఉన్న అడవి ప్రాంతంలో ఎవరు లేని సమయంలో ఆటో ఆపి ఆదివాసి మహిళను బలవంతంగా అడవి ప్రాంతంలోకి లాక్కెళ్ళి బలవంతంగా అత్యాచారం చేసి, హత్యాయత్నం చేయాలని పెద్ద పెద్ద బండరాళ్లతో దాడి చేయడం జరిగింది. ఇట్టి సమయంలో ఆదివాసి మహిళ మరణించినదని భావించిన ఆ వ్యక్తి అక్కడి నుంచి పారిపోవడం జరిగినది. కొన్ని నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చిన ఆదివాసి మహిళ రోడ్డు మీదకి రావడం జరిగినది,అట్టి సమయంలో రోడ్డు మీద ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమనించి సదరు మహిళలను హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలి జాతీయ రహదారి వద్ద మానవహారం నిర్వహించి అక్కడి నుండి భద్రాచలం ఏఎస్పి కార్యాలయానికి భారీ ర్యాలీ నిర్వహించి ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ ఇట్టి సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసుని వేగవంతం చేసి నిందితునికి ఉరిశిక్ష పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదివాసి సీనియర్ నాయకులు కుంజాధర్మ మాట్లాడుతూ దళితులు,గిరిజన మహిళలపై ఇలాంటి అత్యాచారం మరియు దాడులు జరగడం విచారకరం, ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళా నాయకురాలు కుంజ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం వలనే మహిళలపై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని, పైసలు ఇలాంటి సంఘటన జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని ఇలాంటి సంఘటన పునరావృతం అయితే మహిళలందరినీ ఏకం చేసి రాష్ట్రస్థాయి ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజా సంఘాల నాయకులు మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఆదివాసి మహిళపై కిరాతకంగా దాడి చేసి అత్యాచారం చేసిన నిందితుడికి కఠిన శిక్ష పడేంత వరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మరియు భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్ష కార్యదర్శులు పూనేం కృష్ణ దొర,అడ్వకేట్ పాయం రవివర్మ, ముఖ్య సలహాదారు కుంజాధర్మ, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కారం పుల్లయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి, భద్రాచలం ఆదివాసి సమితి మహిళా కార్యదర్శి కొండ్రు సుధారాణి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సోయం జోగారావు, కు%శ%జా శ్రీను, నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర నాయకులు జగ్గా పుల్లయ్య, జగ్గా కుమారి, భద్రాచలం ఆదివాసి సమితి ఉపాధ్యక్షురాలు శీలం దుర్గ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు ఆదివాసి నాయకులు వాడే వీరస్వామి, ఆదివాసీ సేన మహిళా అధ్యక్షురాలు కణితి రాధ, సభ్యురాలుసోడేనాగమణి,బహుజన సమాజ్ పార్టీ డివిజన్ నాయకురాలు కంగాల రమణకుమారి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోకల దుర్గాప్రసాద్, గురజాల వెంకటేశ్వర్లు, ఆదివాసి నాయకులు ఇర్ప శ్రీనివాస్, నల్లబోయిన బాబురావు, సోడి నాగరత్నం, మడివి శ్రావణి, తాటి సులోచన, పిట్టల బెబీ రాణి, సిపిఐ పార్టీ పట్టణ అధ్యక్షులు సాధనపల్లి సతీష్, మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు దాసరి శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అలవాల రాజా మాదిగ, ఏజెన్సీ దళిత సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య.పి.డి ఎస్.యు డివిజన్ అధ్యక్షులు శివ, ఏ.ఐ.డి.దబ్ల్యు.ఏ(ఐద్వా) డివిజన్ ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి మరియు ప్రజా సంఘాల నాయకులు మరియు పట్టణంలోని ఉన్న అన్ని కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు..

టేకులపల్లి సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్):పోషణ మహా కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలంలో కిష్టారం, లచ్చగూడెం గ్రామంలో ఉన్న జిపిఏ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్ జి. లక్ష్మి కిష్టారం అంగన్వాడి సెంటర్లో నిర్వహించి నారు 8 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. పోషణ మహా షెడ్యూల్ ప్రకారం ప్రీస్కూల్ పిల్లలకి ఆటలు అంటే ప్రీ స్కూలు సంబంధించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో ఆడించే ఆటలు గేమ్స్ నిర్వహించటం జరిగింది. అలాగే తల్లులందరికీ ప్రతిజ్ఞ నిర్వహించి పోషకాహారం గురించి మరియు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారము తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే వెయ్యి రోజులు కార్యక్రమాన్ని పూర్తిగా అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమానికి కిష్టారం గ్రామపంచాయతీ సెక్రటరీ, ఆశాలు ,అంగన్వాడీ టీచర్లు సమ్మక్క, లక్ష్మి, నాగమణి ,విజయలక్ష్మి, ఆయాలు, సారమ్మ, రత్తమ్మ తదితరులు హాజరైనారు.

# సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన

టేకులపల్లి సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్): మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ టేకులపల్లి లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన పిల్లలకు చికిత్సను అందించి పిల్లలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు అని మిగిలిపోయిన ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశుభ్రంగా కడుక్కోవాలని జలుబు దగ్గు లాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని అలాగే చర్మవ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడిగా ఉన్న బట్టలు ధరించకూడదని విద్యార్థులకు సూచించారు వంట చేసేముందు వడ్డించే ముందు వంట వారందరూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంజెపి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, స్టాఫ్ నర్స్ రేష్మా ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఏఎన్ఎంలు, సులోచన, చంద్రకళ, ధనసరి, రాంబాబు, ఆశా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ గణేష్ ఆధ్వర్యంలో అన్నదాన%శ% ఏర్పాటు

## - అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

మధిర, సెప్టెంబర్13. నిజం చెపుతాం:మధిర 22వ వార్డులో చల్లా నాగేంద్ర యువ గణేష్ ఆ ధ్వ ర్యం లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని. ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనటం తనకు ఎంతో సంతోషకరమని ఆ భగవంతుని కృపాకటాక్షాలు అందరిపై దయ చూపాలని అందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, డాక్టర్ కోటా రాంబాబు, అనిల్ కుమార్ నెహ్రూ, తూమాటి నవీన్ రెడ్డి, పారుపల్లి విజయ్, రంగా శ్రీనివాసరావు, పల్లపోతు ప్రసాద రావు, దేవిశెట్టి రంగారావు, తన్నీరు రామకృష్ణ,టీవీ రెడ్డి, తన్నీరు జాహ్నవి, ఆదిమూలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారులి

# పినపాక మండలం లో పలు విఘ్నేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం

పినపాక సెప్టెంబర్ 13(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకపినపాకమండల సీతంపేట, బయ్యారం క్రాస్ రోడ్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట, గణపతి కమిటీ వారి ఆహ్వానం మేరకు,మరియు బయ్యారం క్రాస్ రోడ్ నందు వర్తక సంగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ!!శ్రీ!!శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి వేడుకల సందర్భంగా వర్తక సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని శాలువాతో సత్కరించారు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు..

చర్ల సెప్టెంబర్ 13 (నిజం న్యూస్ ) మండలంలోని సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన వ్యాసరచన పోటీలను ప్రధానోపాధ్యాయురాలు వి. రాజేశ్వరి నిర్వహించారు పలువురు వక్తలు హిందీ భాష గొప్పతనాన్ని తెలియజేశారు పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# విజ్ఞేశ్వర స్వామి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం..

చర్లసెప్టెంబర్ 13( నిజం న్యూస్ ) గొమ్ముగూడెం గ్రామంలో పాఠశాల వద్ద ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన విజ్ఞేశ్వర స్వామి నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమమానికి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొడియం. మురళి, పోట్రు. బ్రహ్మానంద రెడ్డి, ఆవుల. మధన్ మోహన్ రెడ్డి, ముత్తవరపు. సత్యనారాయణ, బిలి పిల్లి. పుల్లారెడ్డి, అంగరాజు. వెంకటేశ్వరాజు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జాతీయ భాష దినోత్సవం

టేకులపల్లి సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్): జాతీయ భాష దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలంలో ఎంపీయుపిఎస్ మద్రాస్ తండ స్కూల్లో జరుపుకొన్నారు.. హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు తేజవత్ బాలాజీ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన పోటీ పెట్టారు గెలుపొందిన వారికీ మొదటి బహుతి హిందీ శబ్దకొష్... రెండొవ బహుమతి పెన్నులు. మరియు పాఠశాలలో ని విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ మరియు చాకొలేట్లు పంచి పెట్టారు.. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్, మగ, సక్రం, మంగీలాల్, రాధా, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీకి శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు కార్యక్రమం

టేకులపల్లి 13 సెప్టెంబర్ (నిజం చెబుతాం న్యూస్): బద్ధతండ జిపి లో పోషణ మాసం కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ కే అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లల చేత ఆటలు ఆడించడం అలాగే గర్భిణీకి శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసాలు చేయడం జరిగినది. గర్భిణీ బాలింతలకు కిషోర్ బాలికలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తినాలి అని అవగాహన కల్పించినైనది అలాగే జిల్లా నుండి ఐసిపిఎస్ రాజుఅలాగే సారిక ఈ కార్యక్రమానికి హాజరై , సున్నా నుండి 18 సంవత్సరాలలోపు పిల్లల గురించి తల్లులకు ,స్కూల్ మానేసిన పిల్లలు, బాల్యవివాహాలు ,అక్రమ రవాణా ,వీటి గురించి వారు మాట్లాడటం జరిగినది. ఊరిలో ఇలా జరుగుతే 1098 కి కాల్ చేయాలి అని తల్లులకు చెప్పడం జరిగిన.ది ఈ కార్యక్రమానికి ఐసిపిఎస్ రాజు,సారిక, ఆశా వర్కర్ విజయ,అంగన్వాడి టీచర్స్,సునీత,సుజాత,జ్యోతి, శారద రాంబాయి, ఆయా మారు, తల్లులు, పిల్లలు హాజరైనారు.

# సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

భద్రాచలం సెప్టెంబర్ 13 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రజా పోరాటాల రూపకర్త వామపక్ష ఉద్యమ దిక్సూచి సీతారామేచూరి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మనుబోతుల చెరువు జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేసిన ఘనత సీతారామచురికే దక్కుతుందని అన్నారు. సీతారాం ఏచూరి నాయకత్వంలో వామపక్షాల ఐక్యంగా ఎన్నో ఉద్యమాలను నిర్మించి విజయాలు సాధించారని గుర్తు చేశారు సీతారాం స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా నర్సారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్ నాయకులు రాజలింగం నాగమ్మ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారుమహిళా సంఘం ఆధ్వర్యంలో ఎచూరి కి ఘన నివాళిఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం చంద్రబాబునాయుడు జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో సితార మెచ్యూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ సీతారాం ఏచూరి పార్లమెంటు సభ్యులుగా మహిళా సమస్యలపై అనేక సందర్భాలలో ప్రస్తావించారని గుర్తు చేశారు. మహిళలకు 33% రిజర్వేషన్ల కొరకు మహిళా రక్షణ చట్టాలను పార్లమెంటులో తీసుకువచ్చేందుకు సీతారాం ఏచూరి కృషి చేశారని అన్నారు. విశాఖ ఏజెన్సీలో ఆదివాసి మహిళలపై జరిగిన అగత్యానికి వ్యతిరేకంగా సీతారామయ్య చూరి చేసిన పోరాట ఫలితంగానే అప్పటి నిందితులైన పోలీసులకు శిక్షలు పడ్డాయని సీతాలక్ష్మి స్పష్టం చేశారు. ఏచూరి స్ఫూర్తితో మహిళా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోమచ్చ రమాదేవి ఉస్తేల జ్యోతి జీవనజ్యోతి రాధా వై పూర్ణిమ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్ డబ్ల్యూ జే )జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధుర(బృందావన్ ) లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్. ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటుమథుర( బృందావన్ ) లో జరగనున్న జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్వడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ల సమావేశం కూడా జరుగు తుందని, దీనికి కాన్వడరేషన్ ఆధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతత్వం వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు.ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ఇండియాను మీడియ కౌన్సిల్ గామార్పు,డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ నుంచి నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పూదోట్ల సూరిబాబు, జిల్లా కార్యదర గుండెబోయిన వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు కటారి కృష్ణ, డి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆచారాలే వారి ఆరోగ్య రహస్యం

**- ఐటీడీఏ పీవో బి రాహుల్**

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మారుమూల దట్టమైన అటవీ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించిన పాత తరం ఆదివాసి గిరిజన కుటుంబాలు సంస్కృతి సాంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు కాపాడుకుంటూ జొన్న,గటక,రాగి సంగటి వంటి ఆహారం తీసుకొని దేహంలో శక్తిని కూడగట్టుకొని వంద సంవత్సరాల పైనే జీవించారని, వారి జీవనశైలికి సంబంధించిన మ్యూజియమును అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్మ్యూజియంను ఆయన సందర్శించి, మ్యూజియంలోని పాతతరం సంబంధించిన ప్రతి వస్తువుకు సంబంధించిన అంశము గిరిజనులు వాడిన వస్తువుల యొక్క విధానము మరియు పాత తరం వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు,సాంస్కృతిసాంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు మరియు కొందరెడ్ల జీవనశైలిప్రతిభంభించేలా మ్యూజియంలో పొందుపరిచాలని అన్నారు.ఆదివాసి గిరిజన గ్రామాలలో ఏ కార్యం తలపెట్టిన తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని, ఇప్పటికీ కొన్ని ఆదివాసి గిరిజన గ్రామాలలో పాత తరం గిరిజన కుటుంబాలు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలుఅంతరించిపోకుండాకాపాడుకోవడానికిప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మ్యూజియంలో పొందుపరిచిన కళాకృతులను పరిశీలించి దేశ విదేశాల నుండి భద్రాచలానికివచ్చిసీతారామచంద్రస్వామిని దర్శించుకున్న భక్తులకు ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చినప్పుడు గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించిన బొటానికల్ రెస్టారెంట్, మోడల్ కాటేజ్, మట్టి ఇల్లు, చేపల చెరువు మరియు బోటు, పిల్లల కొరకు సైక్లింగ్ బోటు, నాయక పాడ్ , కోయతెగ ట్రైబల్కి కళాకృతులు, వెదురు బొంగులతో తయారు చేసిన వస్తువులు, గిరిజన వంటకాలు, హ్యాండ్ క్రాఫ్ట్, గిరి ప్రోడక్ట్, తాటాకులతో తయారుచేసిన హస్తకళలు, మరియు న్యూట్రిషన్ తో తయారు చేసిన ఆహార వస్తువులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం చూడ్డానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసి వంటకాలు తయారు చేసి వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతులకు సంబంధించిన ప్రతి వస్తువును కొనుగోలు చేసుకుని వెళ్లేలా మ్యూజియంను అభివృద్ధి చేయాలని, అలాగే ఆర్చరీ క్లబ్, ఆదివాసిగిరిజనులసాంప్రదాయాలకు సంబంధించిన బట్టలు టూరిస్టులు వేసుకొని ఆనందించి కొనుగోలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**- ఉత్తమ్ కమిటిని ఉపసంహరించుకోవాలి**
**- కమిటి లో మాల మంత్రి ఎందుకు లేడు**
**- మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది**
**- న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని**
**- తెలంగాణ లో మాదిగల కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువ**
**- మొండిగా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డికి చంద్రబాబు గతే**

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోంది. వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది.ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని సమితి భావిస్తోంది. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నిస్తున్నాము. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము. ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే..ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుంది. అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటిని మేము స్వాగతించడం లేదు. ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బిసి, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము.ఇది మాలలకు జరిగిన అన్యాయం కాదా కాబట్టి ఈ మంత్రుల కమిటీని స్వాగతించే ప్రసక్తే లేదు.వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, దగ్గరుండి కథ నడిపించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుంది. అసలు ప్రభుత్వం ఏకపక్షంగా వర్గీకరణ అమలు చేయాలనుకున్నప్పుడు మంత్రుల కమిటీ ఎందుకు ఇదంతా మాలలను, మాల ఉప కులాలను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉంది. కాబట్టి ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేత్రుత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలి.రేవంత్ రెడ్డి ఇలాగే మొండిగా నిర్ణయాలు తీసుకుంటే గతంలో చంద్రబాబు కు పట్టిన గతి తెలంగాణ కాంగ్రెస్ కు పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.

# అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న అధికారులు

**- పట్టణంలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:, సెప్టెంబర్13, (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు అధికారుల అందదండలతో జోరుగా కొనసాగుతున్నాయి..మణుగూరు మండలం సమితి సింగారం కూనవరం గ్రామపంచాయతీ ల పరిధిలో భారీ అక్రమ కట్టడంలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులు కానీ పట్టించుకోకపోవడం తో అక్రమ నిర్మాణదారులకు హద్దే లేకుండా పోయింది.మెయిన్ రోడ్డు మీదనే ఇంత భారీ కట్టడం అనుమతులు లేకుండా నిర్మిస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పత్రికా ప్రతినిధులు వివరణ కోరగా నోటీసులు అందజేస్తామని రెండు నెలలుగా చెబుతున్నారే కానీ నోటీసులు అందజేసిన దాఖలాలు లేవు.రేపు నోటీసులు ఇస్తాం అంటూ కాలయాపన చేస్తూ పరోక్షంగా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు తప్ప వారు చేయాల్సిన పని చేయకపోవడం వారికి సహకరించడం తప్ప వారు చేసేదేమీ లేదన్న రీతిగా వ్యవహరిస్తున్నారు..సెక్రటరీ నోటీసులు అందజేయాలి మండలాధికారికి తెలియజేసిన అదే పరిస్థితి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 యాక్టు అమల్లో ఉన్న సంగతే మర్చిపోయి నిర్మాణాలు జోరుగా మండల అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయి.కనీసం నోటీసులు అందజేయాల్సిన పంచాయతీ కార్యదర్శి ఇప్పటివరకు కూడా వారికి నోటీసులు అందజేయకుండా అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులే వారికి వెనులుబాటు కల్పిస్తూ పూర్తిగా సహకరిస్తుండడం నిర్మాణదారులకు ఆడింది ఆట పాడింది పాటగా మండలంలో కొనసాగుతుంది.నోటీసులు అందజేయాల్సిన అధికారులు మాకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయి ఇప్పటికైనా మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్నారు ప్రజలు.

# తెల్లం వెంకట్రావు గురించి మాట్లాడితే ఉపేక్షించేది లేదు

భద్రాచలం సెప్టెంబర్ 13 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ చేతుల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయిన కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగకాంతారావుభద్రాచలంనియోజకవర్గం వచ్చిమాఎమ్మెల్యే పైఅనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి,నియోజకవర్గ ప్రజలకు,క్షమాపణ చెప్పాలి నీ పార్టీలో ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించలేని నువ్వు కనీసం నీ నియోజకవర్గంలో కూడా గెలవని నువ్వు నామమాత్రాన బిఆర్ఎస్ టికెట్ అయినా సొంత ఇమేజ్ తో భద్రాచలం నియోజకవర్గం ప్రజల అందదండలతో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోంభద్రాచలం మండల నాయకులు కొండిశెట్టికృష్ణమూర్తిమాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో గొడవ పడి జిల్లాలో చిత్తుచిత్తుగా ఓడిపోయి జిల్లాలో లేకపోయారు.భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

# పలు సమస్యలపై పినపాక ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రం అందజేసిన అన్నారం బెస్తగూడెం గ్రామస్తులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, బెస్తగూడెం, గ్రామస్తులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి అన్నారం, బెస్తగూడెం గ్రామానికి చెందిన పలు సమస్యలను విన్నపించారు అన్నారం, బెస్తగూడెంలో, సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజ్ లు ,కరెంటు ఫోల్స్, త్రాగునీటి సమస్య ఉన్నాయని తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నారం, బెస్తగూడెం, లో పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తామని, తక్షణమే సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# రజక ముద్దుబిడ్డ ఇళ్లపల్లి లక్ష్మణరావు కి.ఏ.ఎస్ ఐ ప్రమోషన్

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి పల్లి మండలం అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఈలప్రోలులక్ష్మణరవు ఎస్. ఓ అమ్ములు,రజిక నిరుపేద కుటుంబం లో పుట్టి.1989లో పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా రిక్రూట్ అయ్యి మొదటి పోస్టింగ్ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన కరకగూడెం పోలీస్ స్టేషన్ లో పనిచేసిఅక్కడనుండి, వైరా,వి.ఆర్.పురం,సత్తుపల్లి,వాజేడు,కొనిజర్ల,వేంసూరు, కొత్తగూడెం, వివిధపోలీస్ స్టేషన్లో సాధారణ డ్యూటీలు ట్రాఫిక్ ఐడిపార్టీ డ్యూటీలు నిర్వహిస్తూప్రస్తుతం కొత్తగూడెం ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా రాణించి డిపార్ట్మెంట్ కి మరియు ప్రజలకు విశిష్ట సేవలు అందించి, పై అధికారుల ప్రశంసలు అందుకుంటూ ఉత్తమ సేవా పథకం పొంది. శుక్రవారంఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్లో ఏ.ఎస్.ఐ గా ప్రమోషన్ పొందినటువంటి ఆబ్బుగూడెంగ్రామానికిచెందిన ఈలప్రోలు లక్ష్మణరావు కి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం. తరపున ప్రత్యేక అభినందనలు.

# నాగారం చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి

సెప్టెంబర్ బీ13బీ(నిజం చెబుతాం న్యూస్)బీ పాల్వంచ మండలంబీ నాగారం చెక్ డాం నిర్మాణం నిమిత్తమైరాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలజిల్లా కలెక్టర్ పాటిల్ కు కొత్వాల వినతిఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచలోని కొన్ని ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని వారిని అధికారులు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొత్వాల కలెక్టర్ ను కలిసి సమస్యలు వివరించారు. గత సంవత్సరం వర్షాలతో పాల్వంచ మండలంలోని నాగారం చెక్ డ్యాం కొట్టుకుపోయిందని, చెక్ డ్యాం లేకపోవడం వలన ఇటీవల వర్షాలతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. వందలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని వారికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గృహలలో నీరు నిలిచి, ఇళ్లు దెబ్బతిన్నాయని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఉల్వనూరు, చుట్టు ప్రక్కల గ్రామాలలోని ఇళ్ళు తీవ్ర వర్షాలతో దెబ్బతిన్నాయనీ, వాటిని గుర్తించి 52 ఇండ్లకు ఒక్కొక్కరికి 16,500/- చొప్పున నష్ట పరిహారం ఇచ్చినందుకు ప్రభుత్వానికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. తీవ్ర వర్షాలతో జిల్లా మొత్తం పరదలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్, అధికారులు అమోఘంగా పని చేసారనీ, వారికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ కు కొత్వాల సన్మానం జిల్లా సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారానికై నిత్యం కృషి చేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు.

# అభయ హస్తంలో భాగంగా.. రూ 500 కే సిలిండర్ అందజేత..

చర్ల సెప్టెంబర్ 13 (నిజం న్యూస్ ) తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తంలో భాగంగా ఎల సిలిండర్ ఎల్ పి జి. సిలిండర్ రూ 500 కే అందాల అన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసినట్లు తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీడీవో బి ఈదయ్య శుక్రవారం వెల్లడించారు చర్ల జిపి. కేశవపురం.తేగడ లో ప్రవేశపెట్టిన సిలిండర్ కరపత్రాన్ని విడుదల చేశారు ఈ పథకానికి మండలంలో 6250 మంది అర్హులుగా ఎన్నికైనట్లు తెలిపారు ఈ పథకం యొక్క లక్ష్యం మహిళ సాధికారత. దారిద్ర రేఖకు దిగువనున్న వారికి ఆర్థిక భార తగ్గించటానికి కాలుష్య రహిత వంట యావ్యమాన్ని తగ్గించటం కొరకే ఈ పథకం లక్ష్యమన్నారు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో ఏదైనా జాప్యం జరిగితే1967.180042500333 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు

# ఇటీవల కురిసిన భారీ వర్షాల దాటికి స్వరం కోల్పోయిన కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,**
**- బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ ఆర్మీ రవి,గుజ్జ రామకృష్ణ**
**- రాకాసి తండా వరద బాధితులకు యంగ్ మ్యాన్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**
**- ఉచిత మెడికల్ క్యాంప్....దుప్పట్ల పంపిణీ.....అన్నదానం,**
**ఖమ్మం కార్పొరేటర్ బిజీ క్లైమేంట్**

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 13 పాలేరు,,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు ఖమ్మం వై ఎం సి ఎ (యంగ్ మ్యాన్ క్రిస్టియన్ అసోసియేషన్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంప్, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు., క్రిస్టియన్ సర్వీస్ యూనిట్ అధ్యక్షులు ఫ్రాంక్లిన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ లో డాక్టర్

చందన రోగులను పరీక్షించారు. బిపి,షుగర్ వంటి పరీక్షలను నిర్ధారించి, వారికి మందుల పంపిణీ చేశారు.సిస్టర్ పల్లవి, ప్రసాద్ రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం వరద ఉధృతిలో నిరాశ్రయులై కట్టుబట్టలతో మిగిలిన బాధితులకుమధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రెసిడెంట్ బి జి క్లెమెంట్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 78 కుటుంబాలకు దుప్పట్లు, టవల్స్ పంపిణి చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని వారిని ఆదుకోవడానికి వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో వై ఎం సి ఎ , వైస్ ప్రెసిడెంట్ శేఖర్ బాబు కార్యదర్శి జడ్ టి సుదకర్ సభ్యులు కె సంజీవరావు, గీతా కమలాకర్, మేరి షేకర్ బాబు, శిల్పా జాన్సన్, పల్లా కిషోర్, పీ అజయ్, నవీన్, రుత్విక్, యూనిట్ ఆఫ్ మాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ గాదరి బాబు తదితరుల పాల్గొన్నారు.

# ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అలువాల రవికుమార్.**

మహేశ్వరం, సెప్టెంబర్ 13 నిజం, న్యూస్ ప్రతినిధి:కమ్యూనిస్టు ఉద్యమాలకు ఏచూరి సీతారాం మరణం తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అలువాల రవికుమార్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి జిల్లా కార్యవర్గ సభ్యురాలు కవితతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితుడై అకుంఠిత దీక్షతో ఆయనకున్న అపారమైన జ్ఞానంతో దేశ రాజకీయాలలో కీలక భూమిక పోషించారని ఆయన గుర్తు చేశారు. ఆయన లేని లోటు అటు పార్టీకి, ఇటు సమాజానికి తీరని లోటని ఆయన తెలిపారు. కింది స్థాయి నుండి ఎదిగి దేశ రాజకీయాల్లో అత్యంత గౌరవనీయ స్థానంలో ఉన్నారని అన్నారు. ఆయన మరణం పేద కార్మిక, నిమ్న వర్గాలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు చంద్రయ్య, శంకర్, రవి, రాములు, జంగయ్య, శేఖర్, జగన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు లేక విలవెల బోతున్న తాసిల్దార్ కార్యాలయం

మాడ్గుల సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): మాడ్గుల తాసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని రోజుల నుండి ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై శుక్రవారం తాసిల్దార్ కార్యాలయానికి నిజం పత్రిక విలేకరి సమయం 11 గంటలకు వెళ్ళి చూడగా కార్యాలయంలో16 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండడంతో ఇటీవల తాసిల్దార్ సునీల్ బదిలీపై వెళ్ళారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డికి జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం ఆర్డిఓ హనుమంతరెడ్డి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పజెప్పారు.ఆయన గత వారం రోజుల నుండి అనారోగ్య కారణంతో సెలవు పై వెళ్లినట్టు సమాచారం.శుక్రవారం 11 గంటలు దాటినప్పటికీ నలుగురు జూనియర్ అసిస్టెంట్లకు ఒకరు రాగా,రికార్డు అసిస్టెంట్లు ముగ్గురికి ముగ్గురు,ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లకు ఇద్దరు సర్వేయర్,ఆర్ఐ ఎవరు కార్యాలయానికి రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు విసుగు చెందుతు చెట్ల కింద ఆసీనులై కూర్చున్నారు.కీలక శాఖలో విధులు నిర్వహించే ఉద్యోగులే సమయపాలన పాటించకపోతే మిగిలిన శాఖల పరిస్థితి ఏమిటని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఈ విషయంపై ఇబ్రహీంపట్నం ఆర్డిఓను వివరణ కొరకు చరవాణిలో పలుమార్లు సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.ఈ విషయంపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి సమయపాలన పాటించని ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# వెలిగిన వీధి దీపాలు శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపుకున్న బస్తీ వాసులు

షేర్ లింగంపల్లిమాదాపూర్ డివిజన్ సెప్టెంబర్ 13 శుక్రవారం( నిజం చెపుతాం న్యూస్ ) మాదాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ సుభాష్ చంద్రబోస్ నగర్ లోనీ 9 గల్లీలో గత నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు ఈ సమస్యను విద్యుత్తు సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది, ఈ సమస్యను సయ్యద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ లీడర్ షేర్ లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన తక్షణం స్పందించి డి ఈ మేడం తో మాట్లాడి బస్తీ వాళ్లు రాత్రిపూట తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారనేసి గత నాలుగు రోజులుగా సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన వారు వీధి దీపాలను సరి చేయలేదు మీరు ఎలాగైనా ఈరోజు సిబ్బందిని పంపించి వీధి దీపాలు బాగు చేయించాలని చెప్పారు డిఈ మేడం సిబ్బందిని సుభాష్ చంద్రబోస్ నగర్ పంపించారు వాళ్లు వచ్చి వీధి దీపాలను సరి చేశారు, బస్తీ వాళ్లకు ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నాను అని చెప్పే జగదీశ్వర్ గాడ్ నీ ప్రజలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు

# వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించిన చేవెళ్ల పోలీసులు

చేవెళ్ల, సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) : సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ లో భాగంగా గురువారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లోని యువతకు చేవెళ్ల పోలీసులు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల పక్కన గల స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన ఈ వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో చేవెళ్ల సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి దాశరథ రామయ్య, జూనియర్ కోర్టు న్యాయమూర్తి కిరణ్ కుమార్ లు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల నుండి 13 టీమ్స్ మరియు సైబరాబాద్ పోలీస్ టీమ్ ఈ వాలీబాల్ పోటీలో పాల్గొన్నాయి. సైబరాబాద్ పోలీస్ టీమ్ మరియు దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన టీమ్ లు ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన టీమ్ మరియు సైబరాబాద్ పోలీస్ టీమ్ మధ్య హెూరాహెూరీ పోరులో సైబరాబాద్ పోలీస్ టీమ్ విజయం సాధించింది. విజయం సాధించిన సైబరాబాద్ పోలీసు టీంకు మొదటి బహుమతి గా 15,000 రూపాయల నగదు మరియు మెమెంటో, రెండవ బహుమతి సాధించిన దేవుని ఎర్రవల్లి టీంకు 10,000 రూపాయల నగదు మరియు మెమెంటో, మూడవ బహుమతి సాధించిన ఆలూర్ టీంకు 5,000 రూపాయల నగదు మరియు మెమెంటోలను చేవెళ్ల పోలీసుల తరుపునుండి అందించారు. అలాగే ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్లేయర్ మైపాల్ కు మెమెంటోను అందించి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా సెమీఫైనల్ వరకు చేరుకొని ఫైనల్ కు చేరుకోలేకపోయినా కూడా తమ ప్రతిభను కనబరిచిన అంతారం టీంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయమూర్తి దశరథ రామయ్య మాట్లాడుతూ.. యువత దృష్టి చెడు అలవాట్లు, మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా వారికి శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడల వైపు మలచుకోవాలన్నారు. అలాంటి సద్దుదేశంతో ఇలాంటి టోర్నీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. యువత ఇలాంటి టోర్నీలను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, డీఐ రమేష్ నాయుడు, ఎస్ఐలు శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ కుమార్, పోలీసు సిబ్బంది, వక్త పరమేశ్వర్, పాత్రికేయులు, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధునికి పూజలు...

గండిపేట్, సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని లంగర్ హౌస్ లోని హనుమాన్ దేవాలయం లో స్థానిక బాలలు ఏర్పాటుచేసిన విగ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. కాగా భజన గీతాలు కూడా పాడినారు. లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ కన్వీనర్ రామచందర్, సీఐ రఘు కుమార్, ఎస్సై రాజులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగలు ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. గణేష్ నిమజ్జనం సమయంలో ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటించాలని వారు పేర్కొన్నారు. పూజలు నిర్వహించిన వారిలో స్థానిక

నాయకులు ఎం. పూర్ణచందర్ రావు, ఆకుల గోవర్ధన్, ఇంద్రసేనారెడ్డి, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

చేవెళ్ల, సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై గురువారం కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్తున్న సందర్భంగా చేవెళ్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. అరెస్టుల పేరుతో మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ముందస్తు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మంగలి బాలల్ రాజ్, బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, అల్లావాడ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, చేవెళ్ల మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గనీ,

యువ నాయకులు తోట శేఖర్, మండల కార్యదర్శి రామ్ ప్రసాద్, పామెన మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిములు, డైరెక్టర్ వెంకటేష్, నాయకులు దండు సత్యం, ఎల్లయ్య, మల్లేష్, ప్రేమ్, రవీందర్ లతో పాటు పలువురు ఉన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సహాయం

**- ప్రధానోపాధ్యాయులు ఎ రామలింగం..**

మాడ్గుల సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాల ప్రజలు వరదలలో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని మాడ్గుల మండలంలోని కోల్కులపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన

ప్రధానోపాధ్యాయులు ఏ రామలింగం సహకారంతో ఉపాధ్యాయులు,విద్యార్థులు సమకూర్చిన 2685 రూపాయలను హైదరాబాదులోని సెక్రెటరేట్ ఎస్బిఐ బ్యాంకులో సీఎం సహాయనిధికి శుక్రవారం జమ చేసినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామలింగం తెలిపారు.

# వేణు స్వామి పై కేసు నమోదు చేయండి

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 13 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ పోలీసులకు హైదరాబాద్ 17%ష్ట% ఎం.ఎం. కోర్టు ఆదేశం ప్రజలను జాతకాల పేరుతో చీట్ చేస్తున్నారని ప్రధాని ఫోటోను సైతం మార్ఫింగ్ చేసి అందరిని పక్కదోవ పట్టి%శీ%చాడని పిటిషన్ ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన తనపై కుట్ర పన్నాడని పిటిషన్ లో పేర్కొన్న టి.వి 5 మూర్తి ఇందులో భాగంగా ఇద్దరు వ్యక్తులను రంగంలోకి దింపి తనకు హాని తలపెట్టాలని చూస్తున్నాడని పేర్కొన్న పిటిషనర్ పిటిషనర్ వాదనతో ఏకీ భవించిన కోర్టు కేసు నమోదు చేసి విచారణ జరపాలని జూబిలీహిల్స్ పోలీసులకు ఆదేశం

# ఘనంగా ఆర్ కృష్ణ అన్న జన్మదిన వేడుకలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13, ( నిజాం చెపుతాం ):- విద్యానగర్ బిసి భవన్ లో ఘనంగా ఆర్ కృష్ణ అన్న జన్మదిన వేడుకలు పాల్గొన్న జై బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, ఆర్ కృష్ణ అన్నకు జన్మదిన శు బ.ా కా ం క్ష ల ు తెలియజేసినారు. యావత్తు బీసీల అభివృద్ధి గురించి వారికి జరుగుతున్న అన్యాయం గురించి అలుపెరుగని పోరాటం చేస్తూ.. విద్యార్థి దశ నుండే పోరాడుతున్న మన బీసీ ముద్దుబిడ్డ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఇంకా ముందు ముందు మంచి మంచి ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో కలకాలం నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దబ్బు కొట్టు హరిబాబు యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులపై కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి..**

మాడ్గుల సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పైకి అరికపూడి గాంధీ తన అనుచర వర్గంతో దాడికి దిగిన ఘటనపై గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్తారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గుల మండలంలోని బిఆర్ఎస్ నాయకులను సిఐ జగదీష్ అరెస్టు చేసి సొంత పూచి కత్తిపై విడుదల చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తదుపరి వాటిని విస్మరించి అనవసర రాద్ధాంతాలు చేసి బయటపడాలని చూస్తున్నారని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌని లాలయ్య గౌడ్,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్,(చంటి) గ్యార వెంకటయ్య,నాయకులు పల్లేటి యాదయ్య,అనిల్,మల్లేష్ యాదవ్,తిరుపతి,మహేష్, బ్రహ్మం గౌడ్ తదితరులు ఉన్నారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

షేర్ లింగంపల్లి మాదాపూర్ డివిజన్ సెప్టెంబర్ 13 శుక్రవారం( నిజం చెపుతాం న్యూస్ )న్యూ హఫీజ్ పేట్ సుభాష్ చంద్రబోస్ నగర్ యూత్ సభ్యులైనరవి,అఖిల్, భాస్కర్ గణనాధునికి ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉండాలని కోరుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్ర బోస్ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులకు ప్రెసిడెంట్ శివ, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇస్మాయిల్, సాబీర్, పాండు, మహమ్మద్ ముజీబ్, మహమ్మద్ మజీద్, మహమ్మద్ జూనైద్ లను యూత్ సభ్యులు ఘనంగా శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మహేశ్వరం, సెప్టెంబర్ 13 నిజం, న్యూస్ ప్రతినిధి: శుక్రవారం ప్రాథమిక పాఠశాల దేవేందర్ నగర్ లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌర జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒకటవ నంబర్ వార్డ్ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ కస్నా నాయక్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాములు, పి ఆర్ టి యు టీఎస్ మండల గౌరవ అధ్యక్షులు వి ఎల్ ఆనంద్ కుమార్ , జిల్లా బాధ్యులు బాలిశ్వర్, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, ప్రమీల పాల్గొని బదిలీపై వెళ్లిన అశ్విత, శంకర్ ఉపాధ్యాయుల సేవలను, వారి అంకితభావాన్ని కొనియాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పాదాభివందనం చేశారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కౌసర్...

గండిపేట్, సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): వసతి హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ కోరారు. శుక్రవారం సాయంత్రం లంగర్ హౌస్ లోని గోల్కొండ ప్రభుత్వ బాలర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో సౌకర్యాలు సరిగా లేవని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తా నని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మాతంగి రమేష్ తదితరులు ఉన్నారు.

# మహా గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు బోయిని మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13, ( నిజాం చెపుతాం ):- హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పెట్ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక మండపం వారు ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్, ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సీనియర్ బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ మిత్రులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన, రేవంత్ రెడ్డికి పాలన అనుభవం లేక ఫెయిల్ అయింది

**- మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్.**

**- ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్లో తెలంగాణలో వికృత రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.**

**- సుమారు పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయలేదు.**

**- హరీష్ రావు అక్రమ అరెస్ట్ పై కడ్తాల్ బిఆర్ఎస్ నాయకులు నిరసన.**

**- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, రాస్తారోకో నిర్వహించ బిఆర్ఎస్ నాయకులు.**

కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 13 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం లోని కడ్తాల్ మండల కేంద్రంలోని హరీష్ రావు అరెస్టు పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్లో తెలంగాణలో వికృత రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి పాలన అనుభవం లేక బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానం లేక వికృతమైన రాజకీయాలకు తెలియలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ప్రతిపక్ష నాయకుల పై దాడి జరగలేదని సూచించారు. ఇవాళ హరీష్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి భారీ ర్యాలీగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, రాస్తారోకో నిర్వహించడానికి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలపడానికి బయలుదేరిన తమను పోలీసులు అక్రమ అరెస్టును పోలీస్ స్టేషన్ తరలించడాన్ని నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ ముందల్నే నాయకులు ధర్నాకు దిగారు. ఈ సమయంలో పోలీస్ స్టేషన్ ముందు పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలపై దాడి పక్క సీఎం రేవంత్ రెడ్డి ప్లానేనని మండిపడ్డారు. తెలంగాణలో ఒక ఎమ్మెల్యే కే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజలకు రక్షణ ఎట్లా ఉంటుందని ప్రశ్నించారు. ఈరకమైనటువంటి దుశ్చర్యలు ప్రజా పాలనకు పూర్తిగా విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇంటి పై దాడి జరుగుతుంటే రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఈ దాడిలో పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వ్యవహరించారని మండిపడ్డారు. వెంటనే ఈ వికృతమైనటువంటి రాజకీయాలకు తెరదించకపోతే త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ రైతు కో- ఆర్డినేటర్ వీరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్,రంగయ్య, ప్రియా, రమేష్,మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, యాదయ్య, నరసింహ గౌడ్, లోకేష్ నాయక్, సులోచన,సాయిలు,కృష్ణయ్య, లక్ష్మీ,కృష్ణ ,పూజా, దేవా, మాజీ ఉప సర్పంచులు రామకృష్ణ, శ్రీను,వినోద్, శారద, పాండు, నాయకులు మంగళపల్లి నరసింహ, బాలకృష్ణ,శ్రీను, పర్వతాలు, గోపాల్,రమేష్, జితేందర్ రెడ్డి,కృష్ణయ్య, శ్రీను, రమేష్, ప్రశాంత్,భాస్కర్,దేవా, గణేష్,యాదయ్య,కుమార్, వెంకటేష్,అంజాద్ బాబా, మల్లేష్,అంజి, శ్రీకాంత్, శ్రీను, గిరి, యాదయ్య,రామకృష్ణ,జైపాల్, రవి,వెంకటయ్య,కుమార్, చందు,లక్ష్మణ్,రాజు,అర్జున్, యాదగిరి,కిషన్,జగన్,రాజు, జమీల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మరియు పట్టణ,మండల నాయకుల అర్ధరాత్రి అక్రమ అరెస్ట్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 సుమారు 11:30 ప్రాంతంలో వనపర్తి పట్టణంలో లోని వాళ్ళ వాళ్ళ నివాసాలలో అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినపోలీసులఈ సందర్భంగా గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయించడం సరి కాదని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే ఇంటి పై దాడి చేపించి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంటి అని పోలీసులను ప్రశ్నించారు దీనికి సమాధానంగా పోలీసులు మాకు పైనుండి ఆర్డర్స్ వచ్చాయి అని వాళ్ళు బదులు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం పై వారు మండిపడ్డారు.ప్రజా పాలన పేరుతో ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు అని వారు అన్నారు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ గారికి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై స్వయంగా వారే దాడి చేయడం సరి కాదని వారు మండిపడ్డారు, గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి కానీ ఇలా రౌడిజం చేయడం ఏమిటి అని వారు అన్నారు ఈ దాడికి పరోక్ష పాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీకు ఇది తగునా అని వారు ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎమ్మెల్యే ఇంటిపై రౌడీలతో దాడి చేయించిన నీకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉందా అని వారు ప్రశ్నించారు, ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నీకు కర్రు కల్చి వాత పెడతారని వారు మండిపడ్డారు ముందస్తుగా అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,కంచే.రవి, నాయకులు నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్ రహీమ్, ముద్దుసార్ మండల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాధవ్ రెడ్డి,నాగవారం.నరేష్, దేవర్ల.నరసింహ,శంకర్ నాయక్,చిట్యాల.రాము,వస్య నాయక్ తదితరులు ఉన్నారు.

# డీసీసీబీ చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ని సన్మానించిన ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్13ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి .తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి గారిని హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు నూతనంగా ఇటీవలే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికైన నేపథ్యంలో వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు పాలమూరు జిల్లా రైతాంగం సమస్యల గురించి కొన్ని అంశాలను మీద్వారా ప్రభుత్వానికి తీసుకెళ్లి పాలమూరు జిల్లాలో రైతాంగ వ్యవస్థ ని ఆర్థికంగా అభివృద్ధి చేసుందుకు సహకారాన్ని అందివాలని మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గారు కోరారు.

# స్థానికం కోసం ఓటర్ల జాబితాలో సవరణ

## - 14 నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ

చేవెళ్ల, సెప్టెంబర్ 13 (నిజం న్యూస్) సర్పంచ్‌ల పదవీ కాలం ఇప్పటికే ముగిసినందున పల్లెపోరు కోసం అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇందుకోసం ముందస్తుగానే ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల జాబితా ప్రకారమే పంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం చేవెళ్ల మండలంలోని 37 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించారు. ఓటర్ల జాబితాలో ఎవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14 నుంచి 21 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు ఎంపీడీవో హిమబిందు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అర్ధరాత్రి బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

(నిజంన్యూస్) గోపాల్ పేట్ మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 13 అరికెపూడి గాంధీ అక్రమంగా కౌశిక్ రెడ్డి గారి ఇంటిపై దాడి చేసినందుకు గాను,దాడి చేసిన వారిని అరెస్టు చేయమని అడిగినా మాజీ మంత్రి హరీష్ రావు ని అరెస్టు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం బిఆర్ఎస్ శ్రేణులను అర్ధరాత్రి వేళలో ఇళ్లల్లోకి వెళ్లి అక్రమ అరెస్ట్ చేస్తు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ప్రజాపాలనల అని చెబుతూ న్యాయం అడుగుతే ఇలా ఉంది రేవంత్ రెడ్డి పాలన.అరెస్టు అయిన వారిలో గోపాల్పేట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి.బాలరాజు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్. మాజీ కోఆప్షన్ మహమ్మద్ మతిన్ ఉన్నారు.

# గురుకుల కే.జీ.బీ.వీ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కే.జి.బి.వి పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అధికారులు, ఆర్.సి. ఓ,లు, డి.సి. ఓ లు, వైద్య శాఖ అధికారులు, ఆర్.బి.ఎస్. కె, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలు తగ్గాయని, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున వచ్చే రెండు నెలల వరకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలో పని చేసే వంట మనిషి ఇతర సిబ్బందికి ఖచ్చితంగా వైదల్ పరీక్షలు నిర్వహించాలని, వారి ద్వారా పిల్లలుడెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందన్నారు. ఆర్.బి.ఎస్.కే ద్వారా వసతి గృహాలు, గురుకులాలు, కే.జి.బి.లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేస్తునుండాలని, రక్త హీనత బాధపడే విద్యార్థినిలను గుర్తించి మందులు ఇవ్వాలని వాటిని తినిపించే బాధ్యతలు ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు మందులు ఇచ్చిన వాటిని తీనకుండ పడేస్తారని, అందువల్ల తినిపించే బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించాలన్నారు. వసతి గృహాలకు వచ్చే సరుకు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు తీసుకోవాలని సూచించారు.ఆహారపు సరుకు వచ్చిన ప్రతిసారి స్టాక్ రిజిస్టర్ లో విద్యార్థుల సంతకం ఉండాలని,వస్తువుల కాలపరిమితిని తప్పకుండా పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.డి. ఈ. ఒ గోవిందరాజులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, ఆర్డీఓ పద్మావతి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి నుషిత, ఆర్.సి. ఓ లు, డి.సి. ఓ లు,వసతి గృహాల ప్రిన్సిపాల్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎలక్టరల్ రోల్ ప్రకటనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడిఓ కార్యాలయంలో తనిఖీ చేశారు. జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నాయా అని పరిశీలించారు. పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, శ్రీరంగాపూర్, పెబ్బేరు తహశీల్దార్లు, ఎంపీడీఓ, డిప్యూటీ డి.యం అండ్ హెచ్. ఓ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవలిక, మెడికల్ ఆఫీసర్, పాటశాల ఉపాధ్యాయులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారు

(నిజం న్యూస్) పెబ్బేరు మండలం సెప్టెంబర్ 13 గత రాత్రి గౌరవ శాసనసభ్యులు హరీష్ రావు గారి అక్రమ అరెస్టుకు నిరసన తెలిపేందుకు సిద్ధమైనటువంటి పెబ్బేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అర్ధరాత్రి అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేశారుఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెడుతూ భౌతిక దాడులు చేస్తూ నీచ రాజకీయానికి పరాస్రాష్టకం నిలుస్తున్నారు అధికారం ఎవరికి శాశ్వతం కాదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైన మరియు కార్యకర్తల పైన ఎలాంటి దాడులు జరిగిన అక్రమంగా కేసులు వేసిన చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు...ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి గారు,కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి గారు,గోపిబాబు గారు,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి గారు, సంబు రాము గారు,మన్యం గారు, వసంతరావు గారు,సిద్ధిరాములు గారు పలువురు పాల్గొన్నారు...

# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 పెబ్బేరు మున్సిపాలిటీ లో ఉన్న మహాత్మ జ్యోతిభా పులే బి.సి. బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఆహార పదార్థాల రిజిస్టరు ను పరిశీలించిన కలక్టర్ స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు విధిగా తీసుకోవాలని సూచించారు.గురుకుల పాఠశాలకు 460 మంది విద్యార్థిని లు ఉన్నారని, డార్మెటరీ, తరగతి గదులు ఒకే చోట ఉండటం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం,వర్షాకాలంలో గదులు వర్షపు నీటితో కురవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో భవనంలోకి మార్చవలడిందిగా ప్రిన్సిపాల్ కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలక్టర్ మంచి భవనం చూసి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నీ సూచించారు.

# తెల్లం వెంకట్రావు గురించి మాట్లాడితే ఉపేక్షించేది లేదు

భద్రాచలం సెప్టెంబర్ 13 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ చేతుల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయిన కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగకాంతారావుభద్రాచలంనియోజకవర్గం వచ్చిమాఎమ్మెల్యే పైఅనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి,నియోజకవర్గ ప్రజలకు,క్షమాపణ చెప్పాలి నీ పార్టీలో ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించలేని నువ్వు కనీసం నీ నియోజకవర్గంలో కూడా గెలవని నువ్వు నామమాత్రాన బిఆర్ఎస్ టికెట్ అయినా సొంత ఇమేజ్ తో భద్రాచలం నియోజకవర్గం ప్రజల అండదండలతో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోంభద్రాచలం మండల నాయకులు కొండిశెట్టికృష్ణమూర్తిమాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో గొడవ పడి జిల్లాలో చిత్తుచిత్తుగా ఓడిపోయి జిల్లాలో ఒకఎమ్మెల్యేఅనికూడాగెలిపించుకోలేకపోయారు.భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయన సొంత ఇమేజ్ మరియు కార్యకర్తల కృషి, అభిమానంతో గెలిచి భద్రాచలం పట్టణ అభివృద్ధి కోరకుప్రజల కోరిక మేరకు నేను పార్టీ మారడంజరిగింది తప్ప నాస్వార్థ ప్రయోజన%శీ% కొరకు కాదని ముందు నువ్వు గ్రహించాలి.మండల నాయకులు అరికెల తిరుపతిరావు మాట్లాడుతూఅసలు నువ్వు నీకు గురిగింజ సామెత గుర్తుంటే మా ఎమ్మెల్యే గురించి మాట్లాడవు. ఎందుకంటే అసలు నువ్వు బిఆర్ఎస్ పార్టీలో అనుభవించిన పదవులు నీకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలు ఇచ్చిన భిక్ష అది నువ్వు మర్చిపోయి శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే గురించి మాట్లాడే నైతిక హక్కు ముందు నీకు లేదు.ఇకపోతే భద్రాచలానికి ఏంతీసుకొచ్చారు అనిఅంటున్నావు కదాబిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినప్పుడు మీరు మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసారా అలాంటప్పుడు భద్రాచలం ఎమ్మెల్యే గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు.ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వంలో కీలక పదవి విప్పు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉండి మీరు చేసిన అభివృద్ధిలో జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గానికైనా మీరు అభివృద్ధి పనులు తీసుకొచ్చినారా ఒక నియోజకవర్గానికి తప్ప ఏ నియోజకవర్గాన్ని కూడా నీవు అభివృద్ధి చేయలేదు అట్లానే జిల్లా ప్రెసిడెంట్ అయి ఉండి ఎన్నికలు వస్తే ఒక్క నియోజకవర్గాన్ని కూడా గెలిపించలేక నీవు కూడా జిల్లా ప్రెసిడెంట్గా ఉండి ప్రభుత్వ విప్పుగా ఉండి కాంగ్రెస్ పార్టీ చేతులో చిత్తుచిత్తుగా ఓడిపోయినావు. అది నీకు సిగ్గు లేదా దాని మర్చిపోయి మరల తగుదునమ్మా అని ఇప్పుడు భద్రాచలం సీటు కావాలి ఒకవేళ నీ పార్టీ నుండి నీవు టికెట్ తెప్పించుకున్న భద్రాచలం ప్రజలు నిన్ను చిత్తుచిత్తుగా ఓడగొడతారు.ఇదే డాక్టర్ వెంకట్రావు ని కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించుకుంటారు. దానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నువ్వు తెలుసుకో ఏదోబోధించడంనక్కలాగాసరేఎదురుచూస్తున్నవేమో తెల్లం వెంకట్రావు ని తప్పిస్తే మళ్లి ఎన్నికలు వస్తే ఇక్కడనిలబడదామనిఆశపడుతున్నాయో కానీ ఆశలుభద్రాచలప్రజలుస్వీకరించరు.ఎందుకంటే భద్రాచలంలో స్థానికుడైన డాక్టర్ తెల్లం వెంకట్రావు రావుని ఆనాడు పార్టీ గెలిపించలేదు. ప్రజలు డాక్టర్ తెల్లం వెంకట్రావునిఎమ్మెల్యేగాఇక్కడప్రజలకుఉపయోగపడతాడు ప్రజల పక్షాన నిలబడతాడు. మా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తాడని డాక్టర్ తెల్లం వెంకట్రావు ని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు.భద్రాచలంలో అడుగు కూడా పెట్టలేవు రేగా కాంతారావు ఖబడ్దార్.భద్రాచలం కు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏమీ నిధులు తెచ్చాడని అడుగుతున్నారు కదా తెలుసుకో చెబుతాం బిఆర్ఎస్ పార్టీలో ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క పైసా ఇవ్వని మాట వాస్తవ కాదా ఎన్నికలు వారం రోజులు నోటిఫికేషన్ వస్తుందన్న సందర్భంగా కరకట్ట కోసం భద్రాచలం అభివృద్ధి కోసం ఆనాడు నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగినది. అట్టి పనులు నిలిపివేస్తే ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు తర్వాత నాలుగు కోట్లు రూపాయల నిధులు మరియు కరకట్టకు సంబంధించిన 39 కోట్ల రూపాయల నిధులు ఈనాడున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కృషితో దగ్గర ఉండి ప్రత్యేక నిధులు తెప్పించి ఆ కరకట్ట పనులు ప్రారంభించారు. అందుకు ఫలితంగా భద్రాచలంలో ఈ సంవత్సరం గోదావరి రెండుసార్లు వచ్చినా చుక్క నీరు కూడా భద్రాచలంలోనికి రాలేదు.అట్లానే ఈ మధ్యకాలంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అన్ని మండలాలలో డ్రైన్లు, సిసి రోడ్లు, అట్లానే భద్రాచల పట్టణానికి పదిహేను లక్షల రూపాయలతో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు రాజుపేట కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైనేజీ లను మంజూరు చేయించడం జరిగినది.ఈ మధ్యకాలంలో భద్రాచలంసీతారామచంద్రస్వామిదేవస్థానానికి 60 కోట్ల రూపాయలనుమంజూరు చేయించడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్న మా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మీద లేనిపోని అపోలు సృష్టించి ఎన్నికలు వస్తే ఓడిపోయిన మీరు వచ్చి ఇక్కడ నిలబడి ఏదో సాధిద్దాం అని ఉద్దేశంతో మాట్లాడుతున్న విషయాలు ఈ నియోజకవర్గ ప్రజలు గమనిస్తారని నువ్వు తెలుసుకోవాలి.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, నర్రా రాము, మామిడి పుల్లారావు చుక్క సుధాకర్ ,గాడి విజయ్,నాగేంద్ర, రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని డిజిపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు:-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ జిల్లాలో తేది 03.09.2024 ఉదయము 6.00 గంటల నుండి 30.09.2024 ఉదయము 6.00 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుంది. జిల్లాలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు సభలు సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలి. బందుల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము మరియు శాంతిభద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. వనపర్తి జిల్లా పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయి. 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం జిల్లా పరిధిలోని చిన్న పిల్లలు వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే డి.ఎస్.పి వనపర్తిగారి అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదుచేసి చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్ రాయించిన నూతన పాటను ఆవిష్కరించనా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 13 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న ఉచిత సేవలు, కార్యక్రమాలకు ప్రజలలో ఆదర అభిమానాలు అపూర్వమైన ప్రజాస్పందన పై యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్ రాయించిన నూతన పాటను ఇవాళ హైదరాబాద్ లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు యువజన యువజన పార్టీ అధ్యక్షుడు అనిల్ గౌడ్,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి రిమాండ్

(నిజం న్యూస్) పెద్దమందడి. సెప్టెంబర్ 13తేదీ 17- 8- 2024.రోజు సాయంత్రం సమయంలో ఫిర్యాదుదారుడు, దండు అశోక్ తన వ్యవసాయ పొలంలో తన ట్రాక్టర్ యొక్క ట్రాలీ ఆపి ఉంచగా అదే రోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు తన ట్రాక్టర్ ట్రాలీనీ దొంగిలించారని ఫిర్యాదు పై పెద్దమందడి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, ఈరోజు అనగా తేది 13.09.2024 రోజు ట్రాక్టర్ ట్రాలీని దొంగతనం చేసిన కష్టానుల్లా అంజన్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి వయసు 31 సంవత్సరాలు కులం రెడ్డి వృత్తి వ్యవసాయం గ్రామం గునుముకుల ధన్వాడ మండలం అనునతడిని పెద్దమందడి పోలీసు వారు అరెస్టు చేసి కోర్టుకు పంపగా కోర్టు అతనికి రిమాండ్కు పంపించడం జరిగింది.

## స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వినాయక మహోత్సవం సందర్భంగా భద్రాచలం లంబాడి కాలనీలో స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని కాలనీ మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమ పూజని జయప్రదం చేశారు. కాలనీ వాసులు వినాయక ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో స్టార్ బాయ్స్ కమిటీ జి.రామకృష్ణ.రాజశేఖర్.ఎన్.రామకృష్ణ.జి. ముత్యాలు.ఎన్.సతీష్ బాబు. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులే కాదు ప్రజలకు అనుకూలంగా ఉంటున్న వ్యవస్థ పోలీస్ వ్యవస్థ

**- రాకాసి తండా వరద బాధితులకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ**

**- ఎస్ ఐ కూచిపూడి జగదీష్**

నిజం చెబుతాం న్యూస్ సెప్టెంబర్ 13 తిరుమలాయపాలెం,,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన రాకాసి తండా నిరాశ్రయులకు శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ భారీ వర్షాలకు రాకాసి తండా వరద ప్రహాము రాకాసి తండా చుట్టుముట్టడంతో ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు వెళ్లినారని కొంతమంది వరదలు చిక్కుకోవడం తో అధికారం యంత్రాంగం అప్రమత్తమై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో రక్షించామని ప్రజలందరూ మనోధర్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ ఐ సలీం కానిస్టేబుల్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది: టిఎస్ ఎఫ్ డీ సి చైర్మన్ పోదెం వీరయ్య

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 13 (నిజం చెబుతాం) ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు.శుక్రవారం నాడు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కొత్తగూడ అటవీ శాఖ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న పోడు రైతులకు , ఈ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని,రైతులకు రుణ మాఫీ తో రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అని, ఇంక పోడు రైతులకు ఎటువంటి సమస్యలైన స్థానిక అధికారులకు సమాచారం అందించాలాని,కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై చూపిస్తున్న కపట ప్రేమను విడి వరద బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఫ్ డీ సి చైర్మన్ ను కలిసిన ఎఫ్ అర్ ఓ అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకొని మొదటి సారిగా కొత్తగూడ రేంజ్ కార్యాలయానికి వచ్చిన పోదెం వీరయ్య ను కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్ పులా మొక్క తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఎఫ్ అర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. భూపతి తిరుపతి నీ పరామర్శించిన పోదెం వీరయ్య. కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి వాళ్ళ తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాగా,శుక్రవారం నాడు నిర్వహించిన దశ దిన కర్మలకు పోదెం వీరయ్య హాజరై తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,మహమ్మద్ రఫిక్,సిద్దబోయిన రాధ బిక్షం,సల్మాన్, ఉబ్బాని శ్రీహరి, ఆలూరి రాజు,కల్తీ ఎల్లయ్య,బైరాబోయిన సదానందం, దుర్గం మురళీ,రాజు,వెంకన్న , వీరన్న అభిమానులు,అనుచరులు పాల్గొన్నారు..

## పంగ స్వరూప రెడ్డి కాలనీలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 13( తెలంగాణ పత్రిక) పంగ స్వరూప్ రెడ్డి కాలనీలో 100 స్వరూప్ రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ పంగ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గణనాథుని మంటపం దగ్గర పూజలో పాల్గొని ధర్మానన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి స్వరూప్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు పంగ మహేందర్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కాలనీవాసులు భక్తులు పాల్గొనడం జరిగింది

## వైద్యాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

**- జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కోడల నరేష్**

ములుగు మంగపేట, సెప్టెంబర్ 13 (నిజాం న్యూస్)మండలం జిల్లాకు దూరంగా ఉంది. మంగపేట గవర్నమెంటు హాస్పిటల్ లో వైద్యులు 24 గంటలు విధుల్లో ఉండాలి కాని జిల్లాకు దూరంగా ఉండడంతో ఈ మండలంలో పనిచేసే వైధ్యదికారులు డ్యూటి పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. సమయానికి సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . రోడ్డు ప్రమాదాలు , పాయిజన్ కేసులు వచ్చిన సందర్భంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వ ఆస్పటల్ లో డాక్టర్లు అందుబాటులో లేక పోవడంతో ప్రవేటు డాక్టర్ లను ఆశ్రయించి జేబులు కాలి చేసుకుంటున్నారు. వైద్యులు దేవునితో సమానం కానీ ప్రభుత్వ వైద్యులను (యంబిబిఎస్) నమ్మని ప్రజలు ప్రైవేట్ వైద్యులు ఆర్ఎంపీ వైద్యులను ఎందుకు నమ్ముతున్నారు ఎందుకు వైద్యం చేయించుకుంటున్నారు . స్థానికంగా ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ లో సరైన వసతులు సిబ్బంది ఉండరు ఒక్కరే వైద్యురాలు ఆమెకూడా సరిగా ఉండదు పేషెంట్లకు ఎమర్జెన్సీ లో ఎవరి ఫోన్ లిఫ్ట్ చేయదు. పేషేంట్స్ ని పట్టించుకోదు అత్యవసర పరిస్థితుల్లో మళ్ళీ ఏటూరునాగారం ములుగో వెళ్ళాలి మందులు కూడా సరిగా ఉండవు హాస్పిటల్ లో ఉండే మిషినరీ కూడా పనిచేయవు చుంచుపల్లి ఆస్పటల్లో ల్యాబ్ లో మిషన్ ( సి.బి.పి) కరాబయి తొమ్మిది నెలలు అవుతున్న ఇంత వరకు రిపేర్ చేయ్యించలేదు చుంచుపల్లి , మంగపేట తో పాటు పలు గ్రామాలలో పది పైన చనిపోయినా అదికారులు స్పందించట్లేదు. రిజిస్ట్రేషన్ లేని ల్యాబ్ లకు అనమతులు ఎలా ఇస్తున్నారు . దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తొఇసుకోవాలి.ఈ విషయం పై జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఈ హాస్పిటల్ గురించి డీఎంహెచ్ఓ అప్పయ్యకి పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఈ డాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు స్పందించి ఇప్పుడు ఉన్నటువంటి వధ్యురాలు డాక్టర్ వైశాలిని తొలగించి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ఇద్దరు డాక్టర్ల మరియు సిబ్బంది ని నియమించాలని అన్ని రకాల మందులు ఉండేలా మిషినరీ కరెక్ట్ గా పనిచేసేలా చూడాలని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కోడల నరేష్ తెలియజేశారు

## సీతారాం ఏచూరి గారి ఆశయ సాధానే మా లక్ష్యం

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కుమార్**



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13(నిజం చెపుతాం)సిపిఎం, సీఐటీయు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘనంగా పూల దండ వేసి, నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు, ప్రగతిశీల ఉద్యమానికి మరియు దేశానికి తీరని లోటు 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన తను యూనివర్సిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977-78 వరుసగా 3 సార్లుజె.ఎన్.యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బాలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బహుట ఎగురవేసిందని తెలిపారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు.ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయన ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణం భారతదేశంలోని పీడిత తాడిత వర్గాల ప్రజలకు దిగ్భ్రంధాన్ని గురిచేసిందని అన్నారు. ముఖ్యంగా తన చివరి దశబ్ద కాలంలో ఫాసిస్టు మతోన్మాద శక్తుల నుండి దేశ ప్రజలను చైతన్యం చేస్తూ, పార్లమెంట్లో అ ప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ, చైతన్యం వైపు నడిపించిన గొప్ప రాజకీయ యోధుడు తను మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష,కార్యదర్శి వర్కొల్ మల్లయ్య , సావనపెల్లి రాములు, ఉపాధ్యక్షులు బిగుల్ల అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి సామ నరసింహారెడ్డి, %ఙ్ఖీ×% మండల కార్యదర్శి పినకాశి నాగరాజు, నాయకులు మంద రవి, బత్తుల ఎల్లయ్య, కుంబల పోచవ్వ, సొల్లు తారవ్వ, మ్యాక నర్సయ్య, పల్లె శ్రీను, మచ్చ హన్మంతు, బట్టు రాజమౌళి, తానెయ్, మహేష్ లు పాల్గొన్నారు.